

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్

ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

16లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 08, జూన్ 2025 16 పేజీలు


# పలకరించనున్న.. తొలకరి



## నేటి నుంచి మృగశిర కార్తె

ఈ సంవత్సరం ఎండలు దంచి కొట్టాయి. ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఎండవేడిమికి జనం అల్లాడిపోయారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మే 25న ప్రారంభమైన రోహిణి కార్తె జూన్ 7 తో ముగిసింది. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఎండవేడిమికి ఉక్కిరి బిక్కిరి అయిన జనం మృగశిర కార్తి ప్రవేశంతో చల్లబడుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజులపాటు ఉన్న రోహిణి కార్తిలో నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిసి వాతావరణము చల్లబడింది. తిరిగి గత నాలుగు రోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఉక్కపోతతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మృగశిర కార్తె ప్రవేశంతో ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురిసి వాతావరణము చల్లబడుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో



వర్షాకాలం ఆరంభానికి సూచన మృగశిర కార్తె. సూర్య గమనం ఆధారంగా కార్తెలు వస్తాయి. మృగశిర కార్తె ఆరంభం కాగానే వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. మృగశిర కార్తె రోజు చేపలు తింటారు. చేపలు తినడంతో శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని నమ్ముతారు. హైదరాబాదు లో మృగశిర కార్తె రోజు చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. బత్తిని గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని అందజేస్తారు. శ్వాస కోస రుగ్మతలు ఉన్నవారికి మూలిక ఔషధాలతో నింపిన సజీవ చేపలను అందించే వార్షిక కార్యక్రమం. సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించినప్పుడు మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ మహా రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న గుహలో కొలువైన జంగు భాయ్

- చల్లబడనున్న వాతావరణం
- చేప ప్రసాదం పంపిణీకి సిద్ధం
- వర్షాకాలం ఆరంభానికి సూచిక మృగశిర
- వానాకాలం వ్యవసాయ పనులకు రైతులు సమాయత్తం



2 లో..

# భక్తి శ్రద్ధలతో.. బక్రీద్

ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా అని.... దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. జమ్మికుంట పట్టణం, మండలంలోని అన్ని గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు చేశారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి ఖురాన్‌లోని సూక్తులను చదివి వినిపించారు.





వివరాలు లోపలి పేజీల్లో...





2 లో..

- ఏడాది పాటు.. దండకారణ్యాన్ని జల్లెడ
- కర్రెగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్‌కు ముందే మెరుపు వేగంతో కాలు బయటపెట్టిన నేత..
- 20ఏళ్ల తర్వాత సరికొత్త ఫోటో వెలుగులోకి..
- ఎంతమంది హిడ్మాలు ఉన్నారు...?

# జాడలేని హిడ్మా ఆచూకీ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మావోయిస్టు నేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్జిఏ) మొదటి బెటాలియన్‌కు చీఫ్ కమాండర్‌గా నేతృత్వం వహిస్తున్న హిడ్మా అంటేనే ఒక మెరుపు వేగం. గెరిల్లా దాడులకు వ్యూహకర్త. వందల మంది పోలీసులు చుట్టుముట్టిన అనేక మార్లు వారి కళ్లు కప్పి, దండకారణ్యంలో కంటిరెప్పపాటులో కనుమరుగైపోతాడని, ఆయనతో పనిచేసిన మాజీ మావోయిస్టులు చెబుతుంటారు. మావోయిస్టు పార్టీ బలోపేతానికి పలు రాష్ట్రాలలో పార్టీని గెరిల్లా వ్యూహంతో ముందుకు తీసుకెళ్లే కొంత మంది మావోయిస్టు నేతలలో హిడ్మా ఒకరని అంటారు. దేశంలో ఒకనాడు 17రాష్ట్రాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమాంతరంగా మావోయిస్టు పార్టీ వారి కార్యకలాపాలను నిర్వహించేవారు.

# పలకరించనున్న తొలకరి



(మొదటి పేజీ తరువాయి..)

ఉత్సవము ఘనంగా నిర్వహిస్తారు. మృగశిర కార్తె రోజు ఏ ఇంట చూసినా చేపల పులుసు, చేప ఫ్రై వాసన గుమగుమలాడుతుంది. మాంసాహారులు తప్పనిసరిగా చేపల పులుసు చేసుకొని తింటారు. మృగశిర కార్తి రోజు చేపలు తినడము ఏళ్ల తరబడి సాంప్రదాయంగా వస్తుంది. ఎండలతో అల్లాడిన జనం మృగశిర కార్తె ప్రవేశంతో తొలకరి జల్లులతో జనం ఉపశమనం పొందుతారు. దేశంలో ఋతుపవనాల రాకను మృగశిర కార్తె ఆహ్వానిస్తుంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వర్షాలు కురవడంతో నేలతల్లి పులకరిస్తుంది. కర్షకులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు సాగు చేసేందుకు సమాయత్తమవుతారు. మృగశిర కార్తె రోజు చేపలు తినటానికి పలు కారణాలు ఉన్నాయి. ఋతుపవనాల రాకతో వాతావరణంలో పలు మార్పులు చోటు చేసుకుంటాయి. వేడి, ఉక్క పోత, ఉష్ణోగ్రతలు తగ్గి చుట్టూ ఉన్న వాతావరణం చల్లబడుతుంది. ఈ విధమైన వాతావరణం మానవుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో ఎక్కువగా జలుబు దగ్గు ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు పెరిగే అవకాశం ఉంది. చేపల్లో ఉండే ఒమేగా3, ఫ్యాటీ యాసిడ్ లు, విటమిన్ డి వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చేపల్లో ప్రోటీన్లు విటమిన్స్ ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషణ అందిస్తుంది. ఈ పోషకాలు మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించి సీజనల్ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అందుకే మృగశిర కార్తి రోజు చేపలు తింటారు. అంతేకాకుండా చేపలు తింటే కంటి చూపు కూడా మెరుగవుతుందని చెప్తుంటారు. మృగశిర కార్తె రోజు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు చేప ప్రసాదం నిమిత్తం హైదరాబాద్ వస్తారు. ఈ చేప ప్రసాదాన్ని 170 సంవత్సరాల నుంచి బత్తిని వంశస్థులు ఆస్తమా రోగులకు పంపిణీ చేస్తున్నారు. శివ ప్రసాద్ నిమిత్తం రెండు రోజులు ముందే ప్రజలు హైదరాబాద్ చేరుకుంటారు. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తున్న నేపద్యంలో వానాకాలం వ్యవసాయ పంటల సాగుకు రైతులు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచారు. జీలుగ విత్తనాలు చల్లారు. కొద్ది రోజుల్లో ఏపుగా పెరగగానే కలియదున్ని దుక్కులు సిద్ధం చేసి నాట్లు వేస్తారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాలు కూడా కేరళకు మే నెలాఖరులో వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము రుతుపవనాలు వెనక్కి తగ్గాయి. తిరిగి రుతుపవనాలు వచ్చే అవకాశాలు ప్రారంభమయ్యాయి. వాతావరణము ఒక్కసారిగా చల్లబడుతుంది. ఇక రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. నాట్లు వేసి కలుపు తీసేంతవరకు రైతులు వ్యవసాయ పనులతో బిజీగా ఉంటారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఆయా జిల్లాలలో వానాకాలము పంటల సాగు అంచనా ప్రణాళికలను రూపొందించారు. ఎరువులు, విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ నెలలో తప్పనిసరిగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేందుకు ప్రభుత్వము ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. యాసంగిలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి పైకము ఖాతాల్లో జమ చేసింది. బోనస్ మాత్రము కొంత మొత్తంలో పెండింగ్లో ఉంది. మెట్ట పంటలైన పత్తి, కంది, పెసర, వేరుశనగ పంటలు కూడా సాగు చేసేందుకు రైతులు విత్తనాలను సిద్ధం చేసి పెట్టుకున్నారు.వేసవి సెలవులు అనంతరం విద్యాసంస్థలు కూడా ఈ నెల 12న ప్రారంభం కానున్నాయి.

# జాడలేని హెడ్మా ఆచూకీ..

(మొదటి పేజీ తరువాయి..)

పీపుల్స్ వార్‌గా ఉన్న నక్సల్స్ పార్టీ మావోయిస్టు పార్టీగా అవతరించిన తర్వాత మావోయిస్టు కేంద్ర కమిటీలో 21మంది నేతలతో కేంద్ర కమిటీని ఏర్పాటు చేసుకోగా, ఇటీవల కేంద్ర కమిటీలో అతి చిన్న వయస్కుడైన చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా పువర్తి గ్రామానికి చెందిన హెడ్మా అలియాస్ సంతోష్ అలియాస్ విలాస్ అలియాస్ హెడ్మాల్ అనేక పేర్లతో ఆయనను పార్టీలో పిలుస్తుంటారు. హెడ్మాకు హిందీ, గోండి, తెలుగు, కోయా, బెంగాలీ, మరాఠీ భాషల్లో మంచి పట్టు ఉందని, ఆయనతో పనిచేసి జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు చెబుతుంటారు. అలాంటిది 2010 సంవత్సరంలో మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటోవ బెటాలియన్ చీఫ్‌గా ఉన్న హెడ్మా తనకు ఉన్న గెరిల్లా వ్యూహాలతో సిఆర్‌పిఎఫ్ జవాన్లను 76మందిని హతమార్చిన సంఘటన తర్వాత హెడ్మా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టుగా వెలుగులోకి వచ్చాడు. ఆనాటి నుండి

హెడ్మా పోలీసుల నుండి మావోయిస్టు ప్రాణాలకు ఎక్కడైతే ముప్పు వాటిల్లుతుందో... అక్కడ వర్గ శత్రువు నిర్మూలనే లక్ష్యంగా ఎంచుకుని, దాడులకు ప్రతిదాడులుగా వ్యూహాలను రూపొందించుకుని, 2017సంవత్సరంలో 25మంది, 2021లో 22మంది భద్రత బలగాలు హెడ్మా జరిపిన గెరిల్లా దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు, ఈ మూడు సంఘటనలకు హెడ్మానే కీలక పాత్రదారి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇంటలిజెన్స్ పోలీస్ వర్గాలు ధృవీకరించాయి. 2017 తర్వాత హెడ్మా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తిరియాని అటవి ప్రాంతంలో ఇప్పటి మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్ అలియాస్ చొక్కారావు, కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ మరికొంత మంది మావోయిస్టు నేతలతో తిరియాని అటవి ప్రాంతంలో సంచిరిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందడంతో, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు అప్పుడు ఆదిలాబాద్ తిరియాని అడవి ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. అక్కడి నుండి కాలు బయట పెట్టిన హెడ్మా ములుగు ఏటూర్ నాగారం ప్రాంతంలో పార్టీ బలోపేతానికి



పటిష్టంగా వ్యూహాలు రూపొందించినట్లు తెలిసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్న పోలీస్ ఇంటలిజెన్స్ అధికారులు సూచనల మేరకు మావోయిస్టు పార్టీ కార్యకాలపాలను దేశంలో నామరూపాలు లేకుండా అడ్డుకోవడానికి నాటి నుండి ఏరివేత కార్యక్రమాలను ప్రారంభించడం మొదలుపెట్టింది. పోలీస్ క్యాంపులపై ఆనాడు దాడులకు వ్యూహకర్తగా ముందుండి చేసిన హెడ్మా పాత ఫోటోతో ఇంత కాలం పోలీసులు నిఘా పెట్టారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వేలాది కిలోమీటర్లు విస్తరించి ఉన్న దండకారణ్యంలో హెడ్మా పిఎల్జిఏ బెటాలియన్‌కు చీఫ్‌గా వ్యవహరిస్తు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని పోలీసులకు అందిన పక్కా సమాచారంతో చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో ఆనాటి నుండి వేలాది మంది సాయుధ పోలీస్ బలగాలు నిత్యం కుంబింగ్ అపరేషన్ నిర్వహిస్తునే ఉన్నాయి. 2023 ఆగష్టులో పోలీస్ భద్రత బలగాలు, ఉన్నతాధికారులు చత్తీస్‌ఘడ్‌లోని హెడ్మా స్వగ్రామం పువర్తిలో హెడ్మా తల్లితో జాతీయ పతాకాన్ని ఆ గ్రామంలో ఎగురవేయించారు. ఆనాటి నుండి సుమారు 20వేల పై చిలుకు పోలీస్ సాయుద బలగాలు ఆపరేషన్ కగార్ పేరుతో శాస్త్ర, సాంకేతిక డ్రోన్‌లు ఇతర పరిజ్ఞానంతో ఇన్‌ఫార్మర్ వ్యవస్థతో, లొంగిపోయిన మావోయిస్టులతో ఎంతో కాలంగా దండకారణ్యాన్ని జల్లెడ పట్టిన ఈ యడాది కాలంలో హెడ్మా అడగుల జాడ పోలీసులకు కానరాలేదు. దండకారణ్యంలో సాయుద పోలీస్ బలగాలు కుంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్‌లో, కర్రెగుట్టలో సెర్చ్ ఆపరేషన్ మొదలుకుని, అంబుజ్‌ముడ్ పర్వతాలతో పాటు గత నాలుగు రోజులుగా చత్తీస్‌ఘడ్ నేషనల్ పార్క్ దండకారణ్యాన్ని పోలీస్ భద్రత బలగాలు అణువనువున జల్లెడ పడుతుండడంతో, మొదట కేంద్ర కమిటీ నాయకుడు టెంటు లక్ష్మీనర్సింహాచలం అలియాస్ సుధాకర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, రెండోవ నాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారాపు ఆడేల్లు అలియాస్ భాస్కర్ ఎదురుకాల్పుల్లో మృతి చెందారు. ఇది ఇలా ఉండగా, శనివారం సెర్చ్ ఆపరేషన్‌లో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గరు

మావోయిస్టులు మృతి చెందినట్లు, రెండు ఏకే 47 ఆయుధాలు, పెద్ద మొత్తంలో మందుగుండు సామాగ్రి లభించినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో వారం రోజుల క్రితం 51 సంవత్సరాల వయస్సు కల్గిన హెడ్మా సరికొత్త ఫోటోను పోలీసులకు లభించడంతో మీడియాకు విడుదల చేసారు. హెడ్మా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీ తెగలలోని మురియా తెగకు చెందిన వాడని, చిన్ననాటి నుండి పెద్దగా చదువులేకున్న పార్టీలో చేరాక, పలు భాషాలపై పట్టు సాధించినట్లు తెలిసింది. దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ శ్రేణులను తాను స్వయంగా ముందుండి నడిపించి, దాడులు చేయడంలో వ్యూహకర్తగా ఉంటాడని లొంగిపోయిన నక్సల్స్ చెబుతున్నారు. మావోయిస్టు పార్టీ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో హెడ్మా చిచ్చర పిడుగు అని, దాడుల వ్యూహకర్త అని, పోలీసులకు టార్గెట్ కావడంతో, హెడ్మా బయటకు ట్రేస్ అవుట్ కాకుండా నాలుగు బెటాలియన్‌లలో నాలుగురికి హెడ్మా అనే పేరు కల్గి ఉంటారని తెలిసింది. ఇటీవల చత్తీస్‌ఘడ్, కర్ణాటక దండకారణ్య సరిహద్దుల్లో ఒక ప్లాటూన్ దళసభ్యుడు అడవిలో దారి తప్పి, పోలీసులకు చిక్కినప్పుడు అతని పేరు కూడా హెడ్మా కావడంతో హెడ్మా అరెస్టు అని మీడియా గోషించింది.

### కర్రెగుట్టలో సెర్చ్ అపరేషన్‌కు ముందే హెడ్మా

### కాలు బయట మోపాడు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సన్నర కాలంగా అపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు పిఎల్జిఏ బటాలియన్‌లకు కంచుకోటగా, రక్షణ కవచంగా ఉన్న దండకారణ్యం, కర్రెగుట్టలు, అంబుజ్‌ముడ్ అటవి పర్వత ప్రాంతాలు, బీజాపూర్ దండకారణ్యం, నేషనల్ పార్క్ దండకారణ్యంలో వేలాది మంది పోలీస్ బలగాలు పగలు, రేయి అనే తేడా లేకుండా అణువనువున దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్న తరుణంలో అనేక ఎన్‌కౌంటర్‌లు జరిగి, కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు ప్లాటూన్ కమాండర్‌లు ఏరియా కార్యదర్శులు, వందలాది మంది మృత్యువాత పడగా, వందల సంఖ్యలో అటు చత్తీస్‌ఘడ్‌లో, ఇటు తెలంగాణ భద్రాచలం, వరంగల్ పోలీస్ ఉన్నతాధికారుల ముందు లొంగుబాట్లు జరుగుతున్నాయి. పోలీస్ భద్రత బలగాల చేతుల్లో తీవ్రంగా నష్టపోయిన మావోయిస్టు పార్టీ ప్రతికార వ్యూహంతో ఏదైన దుశ్చర్యలకు పాల్పడేందుకు కర్రెగుట్ట సెర్చ్ అపరేషన్‌కు ముందే పిఎల్జిఏ ఒకటోవ బటాలియన్ చీఫ్ హెడ్మా ఆయన ముఖ్య నలుగురు యాక్షన్ టీం సభ్యులను వెంట పెట్టుకుని కర్రెగుట్ట నుండి కాలు బయట పెట్టినట్లు తెలుస్తుంది. దండకారణ్యంలో చిక్కిపోతే హెడ్మాను పోలీసులు వదిలిపెట్టరు. అడవిని వదిలితే ఎక్కడైన ప్రతికార చర్యలకు పాల్పడుతాడా..? లేక మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతంలో రహస్య ప్రాంతంలో తలదాచుకుంటాడా..? అన్న వ్యూహ, ప్రతివ్యూహాలపై పోలీస్ వర్గాలు సమలోచనలు చేస్తున్నాయి. అపరేషన్ కగార్‌లో దండకారణ్యంలోనే వేలాది మంది పోలీసులు చుట్టుముట్టినప్పుడు బంకర్‌లో తలదాచుకుని, ఆ తర్వాత బయటపడినట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏదిఎమైనప్పటికి మావోయిస్టు కేంద్ర కమిటీలో హెడ్మా ఒక కీలక నేత కావడంతో ఆయనకు గట్టి భారీ భద్రత ఉంటుందని, ఆయనను చేరాలంటే సుమారు 150మంది ప్లాటూన్ సభ్యులను దాటి వెళ్లవల్సి ఉంటుందని, పార్టీలో ఆయనతో పనిచేసి లొంగిపోయిన మావోయిస్టు నేతలు అంటున్నారు. పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు డిఆర్జి, ఎస్‌టిఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్, సిఆర్‌పిఎఫ్ బలగాలు 20వేల మంది కళ్లల్లో నలుసుగా మారిన

హెడ్మా అంతమే లక్ష్యంగా పోలీస్ బలగాలు నేషనల్ పార్క్ సెర్చ్ ఆపరేషన్ అంతిమ దశకు తీసుకువచ్చాయి. హెడ్మా అంటేనే మావోయిస్టు పార్టీలో ఒక బ్రాండ్‌గా మిగిలిపోయాడని, ఆయన వల్లనే వందమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని భద్రత బలగాలు ప్రతికారం కోసం ఇంక చివరిదాక దండకారణ్యంలో అడుగులు ముందుకు వేస్తూ సాగిపోతున్నారు.

## జగిత్యాలలో రోడ్డు ప్రమాదం

**◊రాఘవపట్నంలో విషాదం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన సిరవేణి రవి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందటంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిరవేణి నర్సయ్య, అంజవ్వ ల కుమారుడు రవి గురువారం రాత్రి జగిత్యాలలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనం పై స్వగ్రామానికి వెళుతుండగా జగిత్యాల రూరల్ మండలం లో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో రవి కి తీవ్ర గాయలు అయ్యాయి. చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటన వారి కుటుంబం లో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఫాజుల్ నగర్ కు చెందిన అనిత తో రవి కి గత ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. అందరితో కలివిడిగా ఉండే యువకుడి ఆకస్మిక మృతితో స్నేహితులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు చిన్న వయసులోనే నూరేళ్ళు నిండాయి బిడ్డా అంటూ రోదించటం గ్రామస్థులను కంటతడిపెట్టించింది.

## రుద్రంగి పోలీసుల
# చైతన్య యాత్ర

**⊙ రాజీ మార్గమే రాజ మార్గం**

**⊙ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**⊙ ఎస్ఐ మోతిరామ్**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు పోలీసులు. రుద్రంగి ఎస్ఐ ఎం. మోతిరామ్ ఆధ్వర్యంలో పోలీసు బృందం మానాల, ఇతర గ్రామాలను సందర్శించి కేసుల సంబంధిత పక్షాలతో మాట్లాడి, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేలా అవగాహన కల్పించారు. రాజీ మార్గమే రాజ మార్గం అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. గ్రామాల్లో వ్యక్తిగతంగా హాజరై పిర్యాదుదారులు మరియు ప్రత్యర్థుల మధ్య సంభాషణ జరిపి, పరస్పర అంగీకారంతో రాజీలకు సహకరిస్తూ ప్రజలలో న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు. జాతీయ లోక్ అదాలత్ అనేది న్యాయ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా తీసుకొచ్చిన గొప్ప అవకాశమని ఎస్ఐ మోతిరామ్ అన్నారు. ఎస్ఐ మోతిరాం కు సన్మానం. నూతన ఎస్ఐ గా పదవి భాద్యతలు చేపట్టి తొలిసారి రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దెగావత్ తండా గ్రామానికి వచ్చిన సందర్భముగా ఆయనకు మాజీ సర్పంచ్ దెగావత్ సరితా తిరుపతి తోపాటు విడిసి సభ్యులు గ్రామ పెద్దలు ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

పినపాక ప్రభాత వార్త:

త్యాగానికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ (ఈద్ అల్‌అధా) పండుగను శనివారం మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి ముస్లిం సోదరులు సామూహిక నమాజ్‌లో పాల్గొన్నారు. అల్లాహ్ పట్ల తమకున్న విశ్వాసాన్ని చాటుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా ఖుర్బానీ కార్యక్రమం నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చందుర్తి, జూన్ 7: ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2007 2008 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరికొకరు పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ నిర్వాహనకు కృషి చేసిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొర్రె దేవేందర్, జనపాల వెంకటయ్య, కనపర్తి శ్రీనివాస్, తుల శ్రీనివాసరావు, తిప్పని కవిత, జనగామ తిరుపతి, నీరటి శ్రీనివాస్, అటెండర్ ఎండి నాజర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంగి మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎస్సై మోతి రామ్, నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ముదిరాజ్‌కు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ముదిరాజ్‌లకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ముదిరాజ్ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌పై అసత్యపు ఆరోపణలు, విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్తాం శ్రీనివాస్, కారుపాకల శ్రీనివాస్, బొమ్మనవేణ రాజేశం, పోగుల సతీష్, గుర్రాల రాజయ్య, మూగ రవీందర్, గుండారం రవి, కొలిపాక లక్ష్మీనర్సయ్య, గరిగంట నర్సింహ రాజు, ఎర్రం లక్ష్మణ్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ ప్రమాదంలో హెల్పర్‌కు తీవ్ర గాయాలు

**◊ కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు**

చందుర్తి జూన్ 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన నక్క ఆంజనేయులు (50) అనే అసిస్టెంట్ హెల్పర్‌కు విద్యుత్ ప్రమా దంలో శనివారం తీవ్ర గాయాల య్యాయి, మండలంలో దేవుని తండా గ్రామంలో ట్రాన్స్ఫర్మర్ మరమ్మత్తు చేస్తుండగా 11 కె.వి విద్యుత్ వైర్లు తాగడంతో ఆంజనేయులకు బలమైన విద్యుత్ షాక్ తగలడంతో ట్రాన్స్ఫర్మర్ పై నుండి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి, అక్కడే ఉన్న లైన్మెన్ జనార్ధన్ స్పందించి ఆంజనేయులు ను 108 అంబులెన్స్ లో వేములవాడ ఆసుపత్రికి తరలించారు, సనుగుల అసిస్టెంట్ హెల్పర్ అందుబాటులో లేకపోవడంతో బండపల్లి అసిస్టెంట్ హెల్పర్ ఆంజనేయులు తో విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది, పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, విద్యుత్ ప్రమాదంలో గాయపడ్డ అసిస్టెంట్ హెల్పర్ ఆంజనేయులును సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సెస్ సిబ్బంది పరామర్శించారు.

## గుడిలో దొంగతనాలు చేసిన నలుగురి నిందితుల అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని భీంపల్లి, మర్రిపల్లిగూడెం గ్రామాలలోని గుడులలో హుండి పగులగొట్టి దొంగతనం చేసిన నలుగురు యువకులను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. జమ్మికుంట మండలం మారుతి నగర్ కు చెందిన జానబోయిన అరవింద్, హుజురాబాద్ కొత్తపల్లికి చెందిన గుల్ల ప్రవీణ్, హుజురాబాద్ పెద్ద పాపయ్యపల్లి కి చెందిన గట్టు మనోజ్, జమ్మికుంట ఇందిరానగర్ కు చెందిన శ్రీరాముల రాజేష్‌లు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరి నుండి పోలీసులు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు, 38వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. వారు భీంపల్లి, మర్రిపల్లిగూడెం లలోనే కాకుండా వీరి విచారణలో జమ్మికుంట, దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాల్లోని గుడుల్లో కూడా దొంగతనాలు చేసినట్లు వెల్లడైంది. శనివారం వారిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ముస్తాబాద్ , ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండల కేంద్రం కు చెందిన పెరమండ్ల కృష్ణ 50 అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన ముస్తాబాద్ లో చోటుచేసుకుంది వివరాలకు వెళితే పెరమండ్ల కృష్ణ గత నాలుగు సంవత్సరాల కిందట తన కూతురు వివాహానికి 4 లక్షల రూపా యలు అప్పు తీసుకొచ్చి కృష్ణ పనిచేస్తూ క్రమంలో చేయి విరగడంతో తీసుకువచ్చిన అప్పు ఎలా తీర్చాలని బాధపడుతూ అనారోగ్యంతో ఉండడంవల్ల జీవితంపై విరక్తి చెంది తెల్లవారు జామున చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. లక్షి ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా బక్రీద్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



త్యాగాలకు ప్రత్యేకమైన బక్రీద్ పండుగ వేడుకలను కోరుట్ల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య గుట్ట ప్రాంతంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లతో పాటు పలువురు కాగ్రెస్ నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి సహనానికి ప్రత్యేకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లి విరిచేలా భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని ఆకాంక్షి స్తున్నామన్నారు. బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపు కోవాలని కోరుకుంటున్నామన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ఇస్లాం విశ్వాసానికి త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే పర్వదినం బక్రీద్ పండుగ అని ఇట్టి బక్రీద్ పండుగ భక్తి విశ్వాసానికి ప్రత్యేక మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావనని అందరూ అనుసరించాలని ఆకాంక్షి స్తూ అందరిలో స్నేహభావాన్ని కలిగించాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని పేదల పట్ల జాలి దయా కరుణ కలిగి ఉండటమే బక్రీద్ పండుగ పర్వదినం ఇచ్చే సందేశం అని ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈకార్య క్రమంలో నాయకులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, పసుల కృష్ణప్రసాద్, ఎతిరాజం నర్సయ్య, ఏఆర్ అక్బర్, చిట్యాల లక్షీ ్మనారాయణ, సదుల వెంకటస్వామి, రహీం, షాహిద్ మొహ్మద్ షేక్, తెడ్డు విజయ్, దర్శనాల రాజు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మన ఊరుమన పాఠశాల మనందరి బాధ్యత

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం మన పిల్లలను మన పాఠశాలలో చేర్పిద్దాం అనే నినాదంతో బడి ఈడు పిల్లలందరిని మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అవకాశం ఉన్న పిల్లలని పాఠశాల లో అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమిష్టి కృషి, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్న మన ఊరి ప్రాథమిక పాఠశాలలోనే మీ పిల్లలందరినీ చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుటకు మాకు అవకాశం కల్పించగలరని కోరుచున్నామన్నారు. ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియాలో బోధన ఉంటుందని,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత వర్క్ బుక్స్, రెండు జతల స్కూల్ యూనిఫాం, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుర్రాల హరికృష్ణ మాట్లాడుతూ మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏడాది పదవ తరగతి లో మండలంలోనే ఉన్నత స్థాయి లో ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు.నేషనల్ మీన్స్ కమ్‌మెరిట్ స్కాలర్‌షిప్ పథకం భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం దీని లక్ష ్యంమన్నారు.రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందిన, స్థానిక సంస్థల పాఠశాలల్లో ।శ్రీ నుండి శ్రీ॥ తరగతులు చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ. 12,000 వేల స్కాలర్‌షిప్ అందించడం దీని ఉద్దేశమన్నారు. దేశస్థాయిలోజరిగే ఎగ్జామ్ లో మన మన్నెగూడెం పాఠశాల విద్యార్థులు ప్రతి ఏడాది ఇద్దరు ముగ్గురు ఎన్నికవ్వడం ఎంతో ఆనందించదగిన విషయమని, ఈ సంవత్సరం కూడా పురణపు నిశ్వంత్, ఎనుగంటి నిహా లు ఎన్నిక అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జువ్వాడి నర్సింగ రావు రజిని దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇటిక్యాల గ్రామ శివారులో గల నివేదిత వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారి కి అవసరమైన 25 కేజీ ల సన్న బియ్యం, పండ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నర్సింగరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వేడుకలు వృద్ధాశ్రమంలో జరపడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతము రాజము,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఏఎంసీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, పడాల లచ్చన్న మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి,మగ్రిపెల్లి జనార్దన్, సరికెళ్ళ నరేష్, ఏనుగు రాకేష్ రెడ్డి, ఆర్మూరి గంగాధర్, ఏలేటి రాజు, ముక్కెర రాజేష్, పల్లపు అశోక్,తొట్ల మహేష్, ఎండీ అదీబ్ ,తేలు రాజు కుమార్ పాల్గొన్నారు

## జడ్పీ హైస్కూల్ పైడిమడుగు విద్యార్థి దుర్గం వైష్ణవి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ హై స్కూల్ పైడిమడుగు విద్యార్థి దుర్గం వైష్ణవి ప్రతి సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో అర్హత సాధించి రూ. 48వేల స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమల్ల ఆనంద్ తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాల్గొని గ్రామానికి మండలానికి, జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్, డిజిటల్ క్లాసెస్, స్కాలర్షిప్ లను గ్రామస్తులు వినియోగించుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ స్కాలర్షిప్ ను సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను ప్ర ధా నో పా ధ్యా య ు ల ు కొనియాడారు. ఈ సందర్భంగా స్కాలర్షిప్ గ్రహీత దుర్గం వైష్ణవి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎపీసీ చైర్మన్ కాసోజి లక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన

మేడిపల్లి, ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం 2025 పై మండలంలోని కాచారం గ్రామ రైతులకు, ప్రజలకు రెవెన్యూ సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సు లో రైతుల నుండి భూ సమస్యల నిమిత్తం 27 ఆర్జిలను స్వీకరించనైనది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. మునిందర్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఆర్ఐ రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండల ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్

భీమారం, మేడిపల్లి ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్నిఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షి స్తూ... మేడిపల్లి మండల మర్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమల్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ తౌటి తిరుపతి, అబ్దుల్ మాజిద్, అజీమ్, బసీర్, సంబేతి రాజు ముస్లీం మత పెద్దలు, గ్రామ యువకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆయిల్ నేని హరి చరణ్ రావు తండ్రి సురేందర్రావు ఇటీవల మరణిచారు. కాగా ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మేడిపల్లి మండల కేంద్రంలో హరిచరణ్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు తదితరులు ఉన్నారు

# బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా కరపత్రాల పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్ గ్రామంలో శనివారం రోజున రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జూన్ 6 నుండి 19 నిర్వహించు చు బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ సహకారం తో ఇంటింటికి తిరిగి, కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే సదుపాయాల తెలియజేశారు. అత్యధిక విద్య అర్హతలు కలిగిన ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శేష చలపతి తెలిపారు గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఎం అమరేశ్వరి, బి రాజసాగర్ రాజు కే, శ్రీనివాస్ బి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్స్ ఉమారాణి స్వరూప కళావతి జమున తదితరులు పాల్గొన్నారు.

# బక్రీదు పండుగ రోజు బండపల్లిలో స్థల వివాదం

## ▣ సంఘటన స్థలానికి పోలీసులు

చందుర్తి జూన్ 7 ప్రభాతవార్త:

బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నమయంలో, మా పట్టా భూమిలో ఆక్రమంగా ముస్లింసోదరులు ప్రార్థనలు చేస్తున్నారని చందుర్తి మండలంబండపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు శనివారండయల్ 100కు కాల్ చేశారు. రెండు కులామధ్య వివాదమని భావించిన పోలీసులు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని చందుర్తిసీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్లితే చందుర్తి, కోనరావుపేట మండలాసరిహద్దు ప్రాంతంలోని బండపల్లి బావుసాయిపేట గ్రామాల మధ్య ముస్లిం సోదరులు మసీదు నిర్మాణంకోసం 1987లో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికిచెందిన గడ్డం రాఘవరెడ్డి వద్ద బండపల్లి గ్రామానికి చెందిన నన్నుసాబ్, రంజా న్అలీలు కలిసి 0.08 గుంటల స్థలాన్నిఅప్పుడు రూ.3వేల కొనుగోలు చేశారని, అప్పటి నుంచి ఈస్థలం మసీదు కోసమే వినియోగించుకుంటున్నామని, విక్రయదారుని మృతితో ఈ భూమి పట్టామార్పిడిజరిగిందని, దాని పట్టా కోసం పట్టాదారురాలు గడ్డంఅంతవ్వను



పలుమార్లు అడిగితే తమ కుమారులు గల్ఫ్ నుంచి రాగానే పట్టా చెప్తామంటు దాట వేసుకు వచ్చారనిచందుర్తి సీఐ, ఎస్సైలకు బాధితులు వివరించారు. దీంతో పోలీసులు డయల్ 100కు కాల్ చేసికరుణాకర్ పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని చందుర్తిఠాణా వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఎస్సై ఆదేశించారు, బక్రీద్ పండుగ రోజున వివాదంతలెత్తడంతో పోలీసులు దీనిని తీవ్రంగా పరిగణించిబండపల్లి లో సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సాయంత్రం వరకు పోలీసుల గ్రామంలో పందోబస్తు ఏర్పాటు చేశారు.

## హుజురాబాద్ డివిజన్‌లో...

# భక్తిశ్రద్ధలతో.. ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో శనివారం ముస్లిం సోదరులకు అత్యంత పరమ పవిత్రమైన (ఈదుల్- అజ్హా) బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో, పట్టణాలలో ఉన్న ఈద్గాల వద్ద మత గురువుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి సమాధులపై పుష్పాలను సమర్పించారు. అనంతరం పలు మండల కేంద్రాలలో మత గురువులు అల్లాహ్ మానవ జీవిత రహస్యం.. క్రమపడి జీవించడంపై ముస్లిం సోదరులకు ప్రవక్త బోధనలను వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు పేదలకు పలు రకాల దానాలను చేయడంతో పాటు మేకలను, గొర్రెలను (ఖుర్బానీ) జిబాత్ చేసి మాంసాన్ని పంపిణీ చేసారు. వారి ఇండ్లలో ప్రత్యేక వంటకాలు చేసి ప్రత్యేకంగా సేమియాను తయారుచేసి చుట్టుపక్కల వారికి, పరిచయస్తులకు పంపిణీ చేసారు. మస్జిద్‌లలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఐదు సార్లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసారు. నియోజకవర్గంలోని పవిత్ర బిజిగిరిషరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు జమ్మికుంట ఆయా మండల కేంద్రాలలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ కమీషనర్లు యండి ఆయాజ్, కె సమ్మయ్యలు, పలు ప్రజాప్రతినిధులు ఒకరికొకరు అలైబలై తీసుకుని ఈద్ ముబారక్ (బక్రీద్) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహ్మద్ ఇక్బాల్, ముస్లిం మత గురువులు అఫ్జల్ ఖాద్రి, నజీర్ ఖురేషి, సఫియూర్ రహమాన్, సుఫియాన్‌లతో పాటు పలువురు ప్రత్యేక ప్రార్థనలు తెలిపారు.

# జగిత్యాల వార్త

# శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో నేడు మృగశిర ఆయుర్వేద ఔషధం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము జగిత్యాల ఖి చింత కుంట చెరువు దగ్గర, గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సందర్భంగా ప్రతి సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ చేస్తున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్తమా, ఇసినోఫైలియా మొదలైన అలర్జీ సంబంధించిన వ్యాధులను నయం చేస్తూ మరియు రోగ నిరోధంగా ఉపయోగం కలుగు తుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వాహకులు తెలియజేసారు. ఈ అవకాశాని వినియోగించుకోవాలని ఆలయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొద్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్ తెలియజేసారు.

# జగిత్యాల పట్టణ (స్లాటర్ హౌస్) పశువధశాల తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టణంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు .గోవులను వధించకుండా తనిఖీ నిర్వహించారు పట్టణ మునిసిపాలిటీ వార్డ్ నెంబర్ 13 పరిధిలో కల స్లాటర్ హౌస్ పశువధ శాలను జగిత్యాల పట్టణ ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ మదన్ మోహన్ పశువులను వధించటానికి అనుమతి పత్రాలను అందజేశారు. జంతువధశాల ప్రెజర్ వేషన్ గవర్నమెంట్ రూల్ 1980 ఎనిమల్ యాక్ట్ 1977 ద్వారా ధ్రువీకరణ అనుమతి పొందిన పశువులను కోస్తున్నారా లేదా అని పటిష్టమైన తనిఖీలు చేపట్టారు ఆవులను గోవధ చేయకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మునిసిపాలిటీ పర్యవేక్షణ అధికారి డాక్టర్ టి కిరణ్ రెడ్డి డాక్టర్ ఈ రాజకుమార్ డాక్టర్ ఎస్ రాకేష్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ అసిస్టెంట్ గంగంటి రవి పోలీస్ డిపార్ట్మెంట్ హోంగార్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, జూన్ 07, ప్రభాతవార్త:

ఈనెల 09.06.2025 నుండి 14.06.2025 వరకు లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి మండల ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కొట్టుకున్న కేసులు , చిన్న చిన్న దొంగతనాలు, భార్యాభర్తల గొడవ వల్ల ఆయన కేసులు , రోడ్ యాక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , ఓపెన్ డ్రింకింగ్ కేసులు , పెట్టి కేసులు, గేమింగ్ ఆక్ట్ కేసులు, భూమికి సంబంధించినకేసులుఉన్నట్లయితే వాటిని ఈ లోక్ అదాలత్ ప్రతి రోజు ఉదయం 9 గంటలకు అటెండ్ అయ్యి కాంప్రమైజ్ చేసుకోగలరు, ఫైన్ కట్టుకొని మీపై ఉన్నటువంటి కేసుని తొలగించుకోగలరు. కోర్టుకి వచ్చేటప్పుడు మీ వెంట ఆధార్ కార్డు ఫోటో మరియు ఫైన్ కు సరిపడా డబ్బులు తీసుకొని రాగలరు. ఇందుకోసం కోర్ట్ కానిస్టేబుల్ సురేష్8106191802, భూపాల్ పల్లి సీఐ నరేష్ 8712658110, ఎస్సై సాంబమూర్తి 8712658120, ఎస్సై రమేష్ 8712658121,ఎస్ఐ శ్రీలత 8143879003 లను సంప్రదించగలరు.

### నామినేటేడ్ పదవులతో పాటు..

# జిల్లా పార్టీ కార్యవర్గంలో హుజురాబాద్ నేతలకు మేలు చేయండి..

**- పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ప్రణవ్ వినతి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చిన్ననాటి నుండి కార్యకర్తగా కాలుమోపి జెండా మోస్తూ, అంచలంచెలుగా ఎదుగుతూ, పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల సీనియర్ నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర ప్రభుత్వం నియమకాలు చేసే నామినేటెడ్ పోస్టులలో, జిల్లా డిసిసి పదవుల్లో హుజురాబాద్ సీనియర్ నేతలకు ఈ సారి అవకాశం ఉన్న మేరకు ప్రాధాన్యత కల్పించి, పదవులు దక్కెలా చూడాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ శనివారం హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పలువురు నేతలను వెంటబెట్టుకుని వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు ఒడితల ప్రణవ్ ప్రభాతవార్తతో అన్నారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం నుండి నేటి వరకు ఏళ్ల తరబడి పార్టీకి సేవలందిస్తున్న దేశిని కోటి, తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ సంధానకర్త, దళిత సంఘాల నాయకుడు దొంత రమేష్, మాజీ సర్పంచ్ జిల్లల తిరుపతిరెడ్డి ప్రణవ్ వెంట వెళ్లి కాంగ్రెస్ నేతలను కలిసారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీకి సంవత్సరాల తరబడి జెండాలు మోస్తూ, పార్టీ బలోపేతానికి కష్టపడే నేతలకు అధిష్టానం గుర్తించి, కొందరికైన మేలు జరిగేలా చూడాలని కాంగ్రెస్ రాష్ట్ర పెద్దలను విన్నవించినట్లు ప్రణవ్ తెలిపారు. గాంధీభవన్ పిసిసి నుండి పార్టీకి సేవలందించిన బయోడేటా ఫార్మట్‌లు కొత్తవి పంపించామని, వాటిని నింపి త్వరితగతిన అందజేయాలని పిసిసి అధ్యక్షులు సూచించినట్లు తెలిపారు. ఆ తదుపరి పిసిసి నుండి అబ్జర్వర్లు వచ్చి నియోజకవర్గంలో పర్యటించి, వివరాలు తెలుసుకుంటారని, ఈసారి హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేలు జరుగుతుందని, తాను భావిస్తున్నట్లు ఒడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**■బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యశాల కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం,సేవా సుపరిపాలన పేదల సంక్షేమం, వికాసిత్ భారత్ దార్శనికతల కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొడం భవిత,జంగం కిషన్,కొస్నీ వినయ్ యాదవ్,రెడ్డిమల్ల ఆశీర్వాద్,మైలారపు మహేష్,కట్కూరి తిరుపతి, జీల కొమురయ్య,అసాని లక్ష్మారెడ్డి,కర్నే గణేష్,కటకం మధుసూదన్,మీరాల ఎల్లయ్య,నక్క అశోక్,సురేష్,కట్ట తిరుపతి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త:

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో మూడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో ప్రతి కుటుంబానికి ఇళ్లు అందిస్తామని, గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, 21వ వార్డు ఇంచార్జి కొంకీస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండిగిరి కొంకీస కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మరో ప్రాణం బలి

**- ప్రాణం ఖరీదు... మాట్లాడుకున్నంత....**

**- ఆపరేషన్ సమయంలో మత్తు ఎక్కువ అవడమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు**

**- ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి మృతదేహం తరలింపు**

కొత్తగూడెం, జూన్ 7 – ప్రభాతవార్త:

తనకు తెలిసిన వారి ద్వారా పొరుగు రాష్టం నుంచి ఇక్కడికి వచ్చారు. మంచి వైద్యం.. తక్కువ ధరకే వైద్యం అందిస్తారు.. ఖచ్చితంగా మీకు నయం అవుతుందని తెలుసుకున్న వారు వారం రోజుల పాటు ఇక్కడే ఉన్నారు... వైద్యుడు దేవుడితో సమానం... ఆయన హస్తవాస్తి... చేతి మహిమ... ఖచ్చితంగా నయమై తిరిగి ఇంటికి వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పి వచ్చిన వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ప్రతీ విషయంలో డబ్బులు ఖర్చు పెట్టాలంటే వెనకడుగు వేసే వారు వైద్యం చేయించుకోవడం కోసం ఆలోచించకుండా ఖర్చు పెట్టడానికి ముందుకొస్తారు. అలా వారి ఆలోచనలను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆస్పత్రులు డబ్బులు గుంజేందుకు వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

మనిషికి ఉన్న రోగం, జబ్బు తగ్గించుకోవడానికి ఎంతో నమ్మకంతో వైద్యుడు దగ్గరికి వెళ్తాం. సరైన వైద్యం దక్కితే రోగి స్వస్థత పొందుకొని సంతోషంతో ఇంటికి తిరిగి చేరుకుంటారు, కొన్ని సందర్భాల్లో రోగులుఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో తమకు దగ్గరలో లేదా తెలిసిన ఆర్ఎంపీలు చెప్పిన మాటలు విని ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన బోర్డులు భవనాలను చూసి మోసపోయి అర్హతలేని వైద్యుల దగ్గర వైద్యం కోసం వెళ్లిన తర్వాత వైద్యం వికటించి మరణిస్తున్న సందర్భాలు చాలానే చూస్తుంటాం అలాంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో చోటుచేసుకుంది. మే నెలలో ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న మహిళ చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వైద్యం వికటించి మృతి చెందిన సందర్భంలో ఆసుపత్రి యాజమాన్యం హుటాహుటిన కుటుంబ సభ్యులతో చర్చలు జరిపి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. నెలరోజులు గడవకముందే మండలంలో మరొక సంఘటన జరగడంతో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం.జిల్లాలో ప్రధానంగా కొత్తగూడెం పాల్వంచ భద్రాచలం మణుగూరు కేంద్రాలలో వందలకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు వీటికి అనుబంధంగా రక్తపరీక్ష కేంద్రాలు డయాగ్నస్టిక్స్ కూడా ఏర్పడ్డాయి. ముఖ్యంగా జిల్లా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రవేట్ ఆసుపత్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి, ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ఉన్న లోపాలను నియంత్రించడంలో విఫలం కావడంతో ప్రవేట్ ఆసుపత్రులలో అనుమతి లేని సిబ్బందితో వైద్యం నిర్వహించడం, సాంకేతిక పరిజ్ఞానం అనుభవం లేని వారితో రక్త పరీక్ష కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా వైద్యశాఖ అధికారులు నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు కేవలం షోకాజు నోటీసులు తోనే సరిపెట్టుకోవడంతో చుంచుపల్లి మండలంలో ప్రవేట్ ఆసుపత్రులపై నియంత్రణ విఫలమైనట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు.

# భారీ అగ్నిప్రమాదం

**-తప్పిన పెను ప్రమాదం**

**-5 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పిన సిబ్బంది**

**-నాలుగు గంటలసేపు మంటలు**

**-ఫైర్ సిబ్బందికి ఒకరికి స్వల్ప గాయం**

**-సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని అర్బన్ మండలం ధరూర్ గ్రామ శివారులో శనివారం పాత సమాను దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించగా స్పందించిన సిబ్బంది 5 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలగానే ఆ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ గోరా అగ్ని ప్రమాద స్థలానికి చేరుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయిప్లాస్టిక్ సేకరించి నిల్వ ఉంచే గోదాంలో ఒక్కసారిగా



దట్టమైన పొగలతో భారీగా మంటలు చెలరేగాయి.ఆకస్మికంగా చెలరేగిన మంటలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు.. వెంటనే ఫైర్ సిబ్బందికి తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది,జిల్లా యంత్రాంగం అప్రమత్తమై జగిత్యాల రెండు ఫైరింజన్లు కోరుట్ల ధర్మపురి కరీంనగర్ నుండి మొత్తం 5 ఫైర్ ఇంజన్లతో నాలుగు గంటల శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.ప్రమాదస్థలికి ప్రక్కనే పెట్రోల్ బంక్ తో పాటు టైర్ల షోరూమ్ ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,కలెక్టర్ సత్యప్రసాద్ ఘటనాస్థలిలో ఉండి పర్యవేక్షి ంచారు.ఈ క్రమంలో మంటలార్పుతుండగా ఫైర్ సిబ్బంది ఒకరు జారిపడి కాలుకు గాయం కాగా ఆస్పత్రికి తరలించారు..ఒక్కసారిగా దట్టమైన పొగ జగిత్యాల పట్టణాన్ని కమ్ముకోవటంతో ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. ఈ భారీ అగ్నిపర్వతం కారణం ఏమిటనేది తెలియడం లేదు, పక్కనే స్మశాన వాటిక నుండి నిప్పు రవ్వలు వచ్చాయా షార్ట్ సర్క్యూట్ తోనా ఆ పక్కనే అందులో పని చేసే కార్మికులు వంటలు చేసుకుంటున్నారు అక్కడ నుండా లేదా ఏ ప్రాంతం నుండి అగ్ని ప్రమాదం కారణమైంది తెలియాల్సి ఉంది. ఈ అగ్ని ప్రమాద సంఘటనపై పై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## శిలాఫలకాల ధ్వంసం పిరికిపంద చర్య

భూపాలపల్లి రూరల్, జూన్ 07, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలం మొరంచపల్లి, నాగారం గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్ది గంటలలోనే శిల ఫలకాలను ప్రతిపక్ష నేతల ప్రోద్బలంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా వారిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సీరియస్ అయ్యారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏదైనా వ్యక్తిగత విషయాలు ఉంటే ఉండనివ్వండి కానీ అభివృద్ధి పనులకు అడ్డు తగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు గత 10 ఏళ్లు అధికారంలో ఉండి కూడా పేదలకు ఒక ఇల్లు కూడా ఇవ్వలేని టిఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శిలాఫలక దంసానికి పాల్పడిన దుండగులను అదుపులోకి తీసుకొని దాని వెనుక ఎంత నివారణ చట్టరీత్యా కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులను ఆదేశించారు.

## సర్కారీ బడి ముద్దు ప్రైవేట్ బడి వద్దుడోర్ టు డోర్ తిరుగుతూ ఉపాధ్యాయులు ప్రజలు ప్రచారం,

,,,వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు గ్రామ సభ ప్రతిజ్ఞ చేసి డోర్ టు డోర్ తిరుగుతూ బడి ఇడు పిల్లలను బడికి పంపాలని ఉచితలు ప్రభుత్వ బదుల్లోనే అందుతాయని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వా బదుల్లోనే చేర్పించాలని ప్రైట్



బడులు వద్దు ప్రభుత్వ బడిముద్దు అని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఉన్నారు

# సిరిసిల్ల వార్త

## పేదింటి యువతి వివాహానికి మంచాల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వంతడుపుల గ్రామంలో పేద కుటుంబ యువతి వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వారు శనివారం టేకు మంచాలు అందించారు.గ్రామానికి చెందిన ఉప్పరపెల్లి బక్కయ్య కనుకవ్వ కూతురు సాహితీ వివాహానికి 10 వేల రూపాయల వస్తువులను అందించినట్లు వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ర ంజిత్,తిరుపతి,పోచవ్వ,చింటు,రామవ్వ, శ్రీనివాస్ ఉన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుడి ఇంట్లో బక్రీద్ వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు షేక్ చాంద్ ఇంట్లో శనివారం బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి హాజరై ముస్లిం సోదరులు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం ల పవిత్ర పండుగ బక్రీద్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, గొడుగు హరికుమార్, దయ్యాల రామకృష్ణ ఉన్నారు.

## ఘనంగా పెద్దమ్మపెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ,పెద్దిరాజుల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవంలో భాగంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగ జరిపించారు.ముదిరాజ్ కులస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి వేణి గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బిజెపి నాయకులు సుధాకర్,రాజేందర్,నెల్లుట్ల రమేష్,కాసుగంటి రాజు,బింగం నరేష్,సందీప్, స్థానిక నాయకులు మాట్ల మధు,పబ్బతి విజయేందర్ రెడ్డి,సతీష్ రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల మల్లేశం,నరసయ్య,సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 11 సంవత్సరాలు విజయాలతో మోడీ ప్రభుత్వం

ముస్తాబాద్, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని భాజపా రాష్ట్రా కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యశాల కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో శనివారము నిర్వహించారు, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం అలాగే సేవా సుపరిపాలన పేదల సంక్షేమం, వికాసిత్ భారత్ దార్శనికతల కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజా గౌడ్, చిట్నేని శ్రీనివాసా రావు, మెంగని మహేందర్, బిజెవైఎం జనార్ధన్, బాధా నరేష్, చిగురు వెంకన్న,కోల కృష్ణా, గోపీ, గూడ బాల్ రెడ్డి, చీకోటి మహేష్, ప్రభాకర్ రెడ్డి, మీసా శంకర్,బట్టు ప్రశాంత్, దీటి సత్తయ్య, బుర్ర శ్రీను ,కాసరపు రవి, పీరాల విజయ్,కట్ల అజయ్, పేంటం నరేష్,దుంపల పెల్లి అజయ్ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జీలు ప్రభారీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈద్ ఉల్ అదా బక్రీద్ పర్వదిన వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఈద్గా వద్ద మైనార్టీ సహోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ వేడుకలలో రాష్ట్ర వక్ఫ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ పాల్గొన్నారు. మైనార్టీ సహోదరులు ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యశాల కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం,సేవా సుపరిపాలన పేదల సంక్షేమం, వికాసిత్ భారత్ దార్శనికతల కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొడం భవిత,జంగం కిషన్,కొన్నే వినయ్ యాదవ్,రెడ్డిమల్ల ఆశీర్వాద్,మైలారపు మహేష్,కట్కూరి తిరుపతి, జీల కొమురయ్య,ఆసాని లక్ష్మారెడ్డి,కర్నే గణేష్,కటకం మధుసూదన్,మీరాల ఎల్లయ్య,నక్క అశోక్,సురేష్,కట్ల తిరుపతి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ముస్లీముల బక్రీద్ పండుగ వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ముస్లీముల అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి రంజాన్, రెండోది బక్రీద్. మండల కేంద్రముతో పాటు వల్లంపట్ల,పెద్దలింగాపూర్, రేపాక తదితర గ్రామాలలో బక్రీద్ పండుగను ముస్లీములు శనివారం భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. ఉదయాన్నే మజీద్ లలో ప్రార్థనలు చేశారు. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని స్వగ్రామానికి విచ్చేసిన నవ జవాన్ అనిల్ ను బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం లు షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా మండల అధ్యక్షుడు సలీం, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ ను కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. షాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి రాజు, మాజీ సర్పంచ్ ఏలేటి మాధవరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బదుగు లింగం,క్యాత మల్లేశం, బాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బదులు పని చేస్తున్నాయని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత పేర్కొన్నారు.బడి బాట లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు బడి పిల్లల గుర్తింపు, కర పత్రాలతో శనివారం ఇంటింట ప్రచారం చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాలైన,జంగంరెడ్డి పల్లి, తిప్పాపూర్,వెంకటాపూర్,ముస్కానిపేట,వ ంత డ్డుల,ఒబుల ాపూర్,వెంకట్రావుపల్లి, గొల్లపల్లి,సో మారంపేట గ్రామాలలో ఇంటింటా తిరిగి పాఠశాలలో ఉన్న సౌకర్యం గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వి. మహేష్ చంద్ర,రవ ణారెడ్డి,మధుసూదన్, మంజుల,ప్రదీప్ రెడ్డి,లత, అనిల్ కువ ార్,సు నీత,పుష్ప లత,కవిత,స్వప్న,సంపత్ రావ్,సరి త,సత్త య్య,ఫయాజ్ మొహమ్మద్,సుజాత దేవి,రజిత,శ్రీలత ఉన్నారు.

# అణచివేత ఉన్నంత కాలం నక్షలిజం ఎర్రజెండా లను అంతం చేయడం ఎవరితరం కాదు

○ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



పెద్దపల్లి,ప్రభాతవార్త:

అణచివేత ఉన్నంత కాలం నక్షలిజం ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ గార్డెన్‌లో సిపిఐ మండల, పట్టణ పదవ మహాసభలుజరిగాయి. మహాసభల సూచకంగా ఎర్రజెండాను సిపిఐజిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ ఎర్ర జెండాలను అంతం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీని ఈ జిల్లాలో ఒక బలమైనటువంటి శక్తిగా ఎదగడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ నెల 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్‌లో జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమీత్ షా వామపక్ష పార్టీలతోపాటు, మావోయిస్టు పార్టీలు దేశంలో ఉండవద్దని 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం,మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్‌లతో కర్రెగుట్టలో నరమేధాన్ని సృష్టిస్తున్నారని, ఇప్పటికే మావోయిస్టులను 500 మందికి పైగా బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో కాల్చి చంపారని,అడవిలో నివసిస్తున్నటువంటి ఆదివాసీయులను కూడా కాల్చి చంపుతున్నటువంటి ఒక దుర్మార్గమైనటువంటి పరిస్థితిని ఈ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం పాషవికంగా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని అన్నారు. మావోయిస్టులను చంపుతున్నారు తప్ప ఈ దేశంలో మావోయిజాన్ని చంపలేరని, అనిచివేత ఉన్నంతకాలం నక్సలిజం ఉంటుందని, ఇప్పటికైనా కగార్ ఆపరేషన్‌ని నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలో, పెద్దపల్లి పట్టణంలో పార్టీ నూతన శాఖలు పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాబోయే కాలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడుల పని చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీగా గ్రామాల్లో పట్టణాల్లో ప్రజాప్రతినిధులుగా పోటీ చేసి గెలవాలన్నారు. అప్పుడే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఒకప్పుడు పెద్దపల్లి పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు సిపిఐపార్టీ అండగా నిలిచి భూ పోరాటాల ద్వారా ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇప్పించి 20ఎకరాల భూమిని ల్యాండ్ పర్సన్స్ స్కీం కింద ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారు.రాబోయే కాలంలో ప్రజా,కార్మిక,కర్షక సమస్యల్ని పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ముందు ఉంటదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గౌతమ్, గోవర్ధన్, కడారి సునీల్,మార్కాపురం సూర్య, బాలసాని లెనిన్, పూసల రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, చంద్ర గిరి ఉదయ్,కల్లేపల్లి నవీన్, దొమ్మటి రాజేష్, రవి, రామస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లి మండల సిపిఐ పార్టీ నూతన కార్యదర్శిగా పూసల రమేష్, సహాయకార్యదర్శిగా మనోజ్‌కుమార్‌తో పాటు 11 మందిని ఎన్నుకున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 1లో ఎస్సీ ఉద్యోగుల పదోన్నతులపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్సీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్ల పాటిస్తున్నారా అనే అంశంపై జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్ రావు ఆధ్వర్యంలో శనివారం సమీక్ష నిర్వహించారు. సింగరేణి కార్పొరేట్ ఎస్సీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్ సమక్షంలో ఈ సమీక్ష జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎస్సీ రోస్టర్ రిజర్వేషన్ల రికార్డులను పరిశీలించారు. ఎస్సీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులను ఆర్జీ 1 ఏరియా జిఎం, ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను పూర్తి నిబద్దతో ఎస్సీలకే కేటాయించాలని, ఏరియా లెవల్‌లో, గనులలో ఖాళీగా ఉన్న పోస్టులను పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాలని, ఒకవేళ కోటా ప్రకారం ఉన్న గనిలో లేనిచో మిగతా మైన్స్ నుండి తీసుకొని ఆ పోస్ట్ లను ఫుల్ ఫీల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపాధ్యక్షులు ఎంవి.రావు, ఆర్జీ 1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఎస్సీ డిప్యూటి జనరల్ సెక్రటరీ కనుకుంట్ల తిరుపతి, ఆర్జీ 1 ఎస్సీ లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ ఆరేపల్లి హరీష్, ఈర్ల రాజేష్, చొప్పదండి ప్రభాకర్, మేదరి కుమార్, మహంకాళి తిరుపతి, రామగిరి, వెంకట స్వామి, శివసాయి, తిరుపతి, గడ్డం శంకర్, పెగడపల్లి సుభాష్ తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలి




గోదావరిఖని,ప్రభాతవార్త:

ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసర ఉందని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య అన్నారు. గోదావరిఖనిలో టియుసిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజా పంథాలో చేరిన పలువురికి కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరి చేరిక కోల్‌బెల్ట్ ప్రాంతంలో బలమైన కార్మిక ఉద్యమానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రజా, కార్మిక పోరాటాలను నిర్మించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్త నిర్మాణం కోసం సిపిఐఎంఎల్, టియుసిఐ కృషి చేస్తుందని, దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక రంగాన్ని ఐక్యం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోనాయకులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యానారాయణ రెడ్డి, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు, తూళ్ల శంకర్, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల ఓదెలు, కలువల రాజయ్య తదితరులున్నారు.

## పర్యావరణాన్ని కాపాడటం ప్రతీ ఒక్కరి బాధ్యత

సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్

జనపనారా సంచుల పంపిణీ

గోదావరిఖని,ప్రభాతవార్త:



పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాయలంలో ఉద్యోగులకు జనపనారా సంచులను శనివారం జిఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతంగా పెరిగిపోతున్నదని, దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటాలని, అదే విధంగా మనం పీల్చే గాలి, త్రాగే నీరు, పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్క సారి ఆలోచించుకొని వాటిని మనం కలుషితం కాకుండా నివారించి, పర్యావరణాన్ని, ప్రకృతిని మనం కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు గుడ్డ సంచులు వాడాలని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని కోరారు. ప్లాస్టిక్ సంచుల వలన మానవులకే కాకుండా ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా నిత్యవసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగ్‌లను తీసుకొని వెళ్లాలని, దీని ద్వారా ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సిఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు దాసరి వెంకటేశ్వర్‌రావు, కర్ణ, ధన లక్ష్మిబాయి, లక్ష్మి రాజ్యం, బీమా, సీనియర్ పిఓ హనుమంత రావు తదితరులున్నారు.

## సింగరేణి సిబిఎస్ఈ సెలబస్‌లో 100శాతం ఉద్యోగుల పిల్లలనే తీసుకోవాలి

ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో సిబిఎస్ఈ సెలబస్‌లో 100శాతం ఉద్యోగుల పిల్లలను మాత్రమే తీసుకోవాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్ అనిల్ కుమార్, ప్రిన్సిపల్ సుందర్‌ను శనివారం ఎఐటియుసి నాయకులు కలిశారు. సింగరేణి యాజమాన్యంపై ఎఐటియుసి తెచ్చిన ఒత్తిడి మేరకు సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 పాఠశాలలో సిబిఎస్ఈ సెలబస్‌తో నడిపించేందుకు యాజమాన్యం ఒప్పుకుందని తెలిపారు. దీంతో సెక్టార్ 3 పాఠశాల సిబిఎస్ఈలో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు 408 ఖాళీలు ఉన్నాయని, ఈ ఖాళీలలో ఏ విధమైన రాజకీయ జోక్యంకు, రికమండేషన్లకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో పిల్లలను తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీలలో గల సిబిఎస్ఈ స్కూళ్లలో పిల్లలను తీసుకునే విధంగా ఆర్ఓఆర్ పద్ధతి కాకుండా మెరిట్ పిల్లలకు అవకాశం కల్పించాలని, ఒకవేళ ఎలాంటి అవకతవకలు జరిగిన, రికమండేషన్లకు అవకాశం కల్పించిన దానికి పూర్తి బాధ్యత యాజమాన్యమే భరించాల్సి వస్తుందని హెచ్చరించారు. మెరిట్ ప్రకారం పిల్లలను అడ్మిట్ చేసుకొని సింగరేణి ప్రతిష్టను ముందుకు తీసుకెళ్లాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి రాజరత్నం, బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శిలు శాంసన్, గంధం సాంబ శివరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రవికుమార్, మహేందర్, సంపత్ తదితరులున్నారు.

## 28వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గోదావరిఖని,ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ వినోభానగర్‌లో ఎస్‌డిఎఫ్ స్పెషల్ ఫండ్ 5లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు, స్థానిక పరిశ్రమల సహకారంతో రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్‌లీడర్ మహాంకాళి స్వామి, మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు గట్ల రమేష్, నెలకంటి రాము తదితరులున్నారు.

## డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్షల శిక్షణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షా మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది పాల్గొని రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. భూసార పరీక్షల ద్వారా నేలలోని నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని సూచించారు. శనివారం భూసార పరీక్షలు ద్వారా వచ్చిన ఫలితాలలో ముఖ్యంగా భాస్వరం అనేది నేలలో అధిక స్థాయిలో ఉంది కాబట్టి దీని వల్ల రానున్న రోజులలో సూక్ష్మ పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి రైతులు భాస్వరం సంబంధించిన ఎరువులు అయిన కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని తెలిపారు. అదే విధంగా నేలలో నిక్షిప్తమై ఉన్న భాస్వరం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకురావడానికి భాస్వరం కరిగించే బ్యాక్టీరియా( జీవన ఎరువులు) వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి గ్రామానికి చెందిన 50 మంది రైతులు పాల్గొని తమ భూములకు సంబంధించిన భూసార పరీక్షల నివేదికలను పొందారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, రాజేందర్, సతీష్, సుమంజలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలోని భవాని శంకర స్వామి ఆలయంలో శనివారం శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుక రాగా భక్తులు అధిక సంఖ్యలో హాజరుతో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య వాయిద్యాల నడుమ కల్యాణం వైభవంగా జరిగింది.

### ❖ నాగ పడుగ బహుకరుణ

ఆలయంలోని శివ శంకరునికి మెడలో నాగపడుగను అదే గ్రామానికి చెందిన కాంతాల ఆగ రెడ్డి కిలో వెండితో చేయించి ఆలయ కమిటికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటి చైర్మన్ జిన్నారపు శివ కుమార్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



శనివారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలోని అన్ని గ్రామాలతో పాటు చల్లూరు లో మజీదులు, ఈద్గాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి. ఉదయం నుంచే ముస్లిం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి. సామూహిక ప్రార్థనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. ముస్లిం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు. కొందరు ముస్లిం సోదరులు తమ సమీప ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా, పాయసం వడ్డించి వారితో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు


**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ పర్వదినాన్ని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఉదయమే ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. జగిత్యాల పట్టణంలో ఖిల్లా, పెద్ద మసీదు,మంచినీళ్ళ బావి ఈద్గాల వద్ద పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## పుస్తే, మట్టేల పంపిణి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామ శివారులోని మంతెనపల్లికి చెందిన మంతెన ఐలయ్య కుమార్తె సుకన్య వివాహము శనివారం జరగగా నూతన వధూవరులకు నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు పుస్తే, మట్టెల కోసం 10,116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ తమ డైరీకి పాలు పోసే రైతుల ఇంట్లో ఆడపిల్లల వివాహానికి పుస్తే, మట్టెల కోసం ఆర్థిక సహాయం చేయడం ఆనవాయితీ అని, ఇప్పటి వరకు 477 మందికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ గణేష్ రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**❖ జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



ఈనెల 14న హుజురాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది, ముద్దాయి ఇరువర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ సూచించారు. ఇరువర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలు ఆలోచించుకొని వారి ఇష్టపూర్వకంగా చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే గ్రామంలో, పట్టణంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ పడాలని, రాజీ మార్గం రాజ మార్గమని సూచించారు.

## పేదోడి సొంతింటి కల సహకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదోడి సొంత ఇంటి కల సాకారం చేసిందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కేశవపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటి సభ్యుడు సాయిని రవి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సత్తిష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరి కుమ్మరి శ్యామ్, 15వ వార్డు నాయకులు పాతకాల అనిల్, సతీష్, సుధాకర్, ప్రణయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**❖ వేడుకల్లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ముందుగా ముస్లిం మత పెద్దలు, ముస్లీం సోదరులతో అలాయ్ బలాయ్ తీసుకుంటూ ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవత్వాన్ని వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ పరమార్థమని పేర్కొన్నారు. ముస్లిం సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకునే అతి ముఖ్య పండుగల్లో బక్రీద్ ఒకటని, ఈ బక్రీద్ పండుగ అందించే సందేశం మహోన్నతమైనదని ఆయన పేర్కొన్నారు. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగమని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ సర్ఫొద్దీన్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ పాషా, ఆలిండియా వొలామ కౌన్సిల్ అధ్యక్షుడు నదీమొద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండీ ఇర్ఫాన్, ముస్లిం నాయకులు ఎండీ అజీద్, ఎండీ మహమూద్, ఎండీ అజహర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఒడెలు యాదవ్, పార్టీ నాయకులు కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**వీర్నపల్లి ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో శనివారం రోజు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్దాలతో అల్లా ను జ్ఞాపకం చేసుకుంటా ప్రత్యేక ప్రర్థనలు చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ మండలంలోని పలుగ్రామాలలో కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముస్లిం మత గురువు రియాజుద్దీన్, మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ బడే అంఖుస్, ఉపాధ్యక్షులు ఖాజాపాషా, మాజీ మండల కో అప్సన్ ఉస్మాన్,హుస్సేన్, సల్మాన్, షారుక్, ఉమర్, సయ్యద్ గోరెమియా, రఫిక్, అంఖుస్, ఇక్బల్, మోమిన్, రస్తుం, జాకీర్, అహ్మద్, హంజాద్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల కల సాకారం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరితో పేదల కల సాకారమైందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు దబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇస్తామని వాగ్దానం చేసి మోండిచేయి చూపారని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఆర్థికంగా రాష్ట్ర పరిస్థితి బాగాలేకపోయినా పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం, అధికారులు సూచించిన, నిర్ధేశించిన విధంగా ఇల్లు కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**-మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు**

మహబూబాబాద్ టౌన్,జూన్7,ప్రభాతవార్త:



బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ జిల్లాలోని ముస్లిం సొదరులు, మత పెద్దలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి తమతమ సమీపంలోని మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఒకరికొకరు అలాయిబలాయ్ తీసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా తమ తమ పూర్వీకుల సమాదుల వద్ద ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లింలు పొట్టెళ్లను బలిచ్చి అట్టి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం బీదలకు పంచి, మరోబాగం బంధువులకు ఇవ్వగా మిగిలిన బాగాన్ని వారు తీసుకుంన్నారు. ఈ రోజు దానం చేయడం వలన పాపాలు తొలిగిపోయి పుణ్యం లభిస్తుందని వారి ప్రగాఢ విశ్వాసం. ఈ వేడుకల్లో ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

## అధనపు కట్నం కేసులో ఇద్దరిపై కేసు నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్7,ప్రభాతవార్త:

అధనపు కట్నం కేసులో మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామానికి చెందిన అన్నదమ్ములపై కేసు నమోదైంది. పచ్చిపాల శ్రావణి పిర్యాదు మేరకు తన భర్త పచ్చిపాల నరేష్ తన తండ్రిని అధనపు కట్నం కోసం వేదిస్తున్నాడు. అదే గ్రామంలో తన తండ్రి పేరుమీద ఉన్న రెండు ఎకరాల భూమిని కూడా తన పేరు మీద రాయాలని ఒత్తిడి తీసుకొచ్చాడన్నారు. ఇదే క్రమంలో తనను, తన తండ్రిని హత్య చేయాలనే ఉద్దేశ్యంతో పచ్చిపాల నరేష్, తన అన్న పచ్చిపాల లింగన్నలు తన తండ్రి ఇంటిమీదకు వచ్చి ఇనుప రాడ్డుతో దాడి చేశారని తెలిపింది. ఆమె పిర్యాదు మేరకు మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపిక కేసు నమోదు చేసి నేరానికి ఉపయోగించిన గొడ్డలి, ఇనుపరాడ్డు, ఒక బైక్, రెండు సెల్‌ఫోన్‌లు, స్వాదీనం చేసుకొని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## మండలంలో ఘనంగా త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

గార్ల, జూన్7 ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లీం సహోదరులు శనివారం భక్తిశ్రద్దలతో త్యాగానికి ప్రతీక ఈదుల్ అద్‌హ (బక్రీద్) పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం తెల్లవారు జామున మండల కేంద్రంలోని మసీదులో ప్రార్ధనలు, అనంతరం ఈద్గాలో ముస్లీం సహోదరులు మత గురువు ఆద్వర్యంలో సాముహికంగా ప్రార్ధనలు చేశారు. బక్రీద్ పర్వదినాన మక్కాలో నమాజ్ చేయడం ముస్లీంలు పవిత్రంగా భావిస్తారు. ఆనవాయితీ ప్రకారం సంపన్న కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమంది అన్ని పొట్టేల్లు బలి ఇవ్వాలి వాటి మాంసాన్ని 3భాగాలు చేసి ఒకభాగం తమ కుటుంబసభ్యుల కోసం, రెండవబాగం ఇరుగు పొరుగు, బంధుమిత్రులకు, 3వభాగం పేదలకు, ఫకీర్‌లకు, దానంచేయడం ఆనవాయితీ. ఉదయాన్నే నమాజ్ అనంతరం ముస్లీం సహోదరులు ఖుర్బాని ఇచ్చి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు ఇమామ్ వసీం అక్రం బక్రీద్ విశిష్టతను వివరించారు. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మాజీఎంపిపి భట్టు నాగరాజు, మూడ్ శివాజీచౌహన్, మాళోత్ వెంకట్‌లాల్, మాజీ వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మాజీఎంపిటీసి శీలంశెట్టి రమేష్, అన్ని పంచాయితీల మాజీసర్పంచ్‌లు, వివిద పార్టీల నాయకులు, వార్డుమెంబర్లు హిందువులు, ముస్లీం సహోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమలో జమామసీదు అద్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫియుద్దిన్, షేక్ బుడాన్, కమిటి సభ్యులు షేక్ మౌలానా, షేక్ యాకూబ్‌జాని, మహ్మద్ జిలానీ, మహ్మద్ హైమద్, షేక్ సత్తార్, మహ్మద్ ఖదీర్‌బాబా, షేక్ యాకూబ్‌పాష, షబ్బీర్‌ఖాన్, షేక్ అఫ్జల్, తదితరులున్నారు.

## నూతన నిర్మాణ ఆలయ ద్వారం ఆర్చిగోపురం ప్రారంభం

గార్ల, జూన్7 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయ ద్వారం ఆర్చిగోపురంను దాతలు ప్రారంభించారు. తొలుత ఆలయంలో అమ్మవారు, స్వామివారలకు అర్చకులు రామాయణం అచ్యుతా చార్యులు వేదమంత్రోత్స రణాలతో అభిషేకాలు జరిపించి, పట్టువస్త్రాలు, పసుపు,కుంకుమలు, పండ్లు సమర్పించి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు పుల్లఖండం రాజయ్య, రమేష్‌బాబు, రాంబాబు, శ్రీనివాస్,ల కుటుంబసభ్యులు ఆద్వర్యంలో వారి తల్లిదండ్రులు పుల్లఖండం సత్యనారాయణ వెంకటమ్మ దంపతుల జ్ఞాపకార్ధం నూతనంగా నిర్మించిన ఆలయ ద్వారం ఆర్చిగోపురంను అర్చకుల వేదమంత్రోత్స రణాలు, సన్నాయి మేళతాళాల నడుమ భక్తుల సమక్షంలో దాతలు ప్రారంభించారు. అనంతరం శ్రీభూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఉత్స వ విగ్రహాలను రథంపై అలంకరించి భక్తులు ఏడు కొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా నామస్మరణాలతో ఆలయ ప్రాంగణంలో రథోత్స వం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. దాతలు పుల్లఖండం రాజయ్య దంపతులు, రమేష్‌బాబు దంపతులు, రాంబాబు దంపతులు, శ్రీనివాస్ లక్ష్మీ దంపతులు, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, బోనగిరి సుదర్శన్‌రావు, పర్చూరి కుటుంబరావు కనకమ్మ, టిటిడి ఆలయ ప్రచార జిల్లాకమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్ మాణిక్యమ్మ, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, బేతి వెంకటేశ్వర్లు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతి, రావూక విమల్‌కుమార్ జైన్, జక్కుల పాండురంగారావు, జవ్వాజి నరసింహరావు సరోజిని, కందునూరి శ్రీనివాస్, పుల్లూరు వెంకటరెడ్డి, కందునూరి ఉపేందర్ అరుణ, గుగులోత్ శ్రీనివాస్, కణతం సత్యనారాయణరెడ్డి, జడశ్రీను, పవన్‌జైన్, రమా, బేతి సరోజిని, బేతి సత్యనారాయణ, లక్ష్మీ, సుజాత, తదితరులున్నారు.

## ఆటో ప్రమాధంలో మరణించిన బాలిక

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ఆటో, టాటాఎస్ వాహనాలు ఎదురెదురుగా ఢొకిన్న ఘటనలో బాలిక మృతిచెందిన విషాదకర సంఘటన శనివారం జిల్లాలోని కురవి మండలం లింగ్యతండా స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. కురవి మండలకేంద్రానికి చెందిన తొడుసు వెంకన్న - సరితల కూతురు నేహశ్రీ(16) ఈ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఇటీవల పదొవ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కాగా నేహశ్రీకు 560మార్కులు సాదించింది. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముస్లింల త్యాగానికి ప్రతీక బక్రీద్

మరిపెడ,జూన్7,ప్రభాతవార్త:

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సొదరులు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలను రంగురంగులతో రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ముస్లింలు చిన్నా,పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి మసీదుకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. ముస్లింలకు ప్రధానమైన పండుగల్లో రంజాన్ తర్వాత బక్రీద్ అన్నారు. ఈ పండుగను పురస్కరించుకొని గొర్రెపోతులను బలిచ్చి పేదలకు, బందువులకు చిన్నచిన్న ప్యాకేజిలు దానం చేశారు. అలా చేయడం వలన పొపాలు పోయి పుణ్యాలు కలుగుతాయని వారి ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఒక్క ముస్లిం సొదరుడు తన ఉన్న దాంట్లో కొంత పేదలకు దానం చేయడమే వారి భక్తికి నిదర్శనం

## ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి**

గార్ల, జూన్7 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలో రాగం సత్యనారాయణ, గుగులోత్ భీమ్లా అద్యక్షతన అమరవీరుల స్మారకభవనంలో ఏర్పాటు చేసిన సిపిఐ గ్రామశాఖ మహసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాలొగ్నఇ మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడులను వెంటనే రద్దుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపడితే ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేలమంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఉక్కుపరిశ్రమ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాంపురం గ్రామం సమీపంలో ప్రవహిస్తున్న పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దశాబ్ధాల కాలం నుండి భారతకమ్యూనిస్టు పోరాటాలు చేస్తుందని, ప్రజల మద్యనే తిరుగుతూ సిపిఐ ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తుందన్నారు. మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం, మండల అభివృద్ధి కోసం మండల కమిటి ఆద్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటు పరిష్కారంలో అగ్రభాగాన నిలుస్తుందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. అనంతరం సిపిఐ పార్టి గ్రామ కమిటిని ప్రకటించారు, కార్యదర్శిగా దూపాటి జనార్ధన్, సహాయ కార్యదర్శిగా రాగం సత్యనారాయణ, గుగులోత్ భీమ్లా,లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో రాగం రమేష్, కట్టెబోయిన భిక్షమయ్య, ఇరుగు వెంకటేష్, పొన్నం వెంకటేశ్వర్లు, మేకపోతుల వెంకన్న, ఇలుటూరి వెంకన్న, పిచ్చయ్య, చిటాకుల రాములు, రాగం పుల్లయ్య, చౌకాల భిక్షం, బాసిపంగు శ్రీనివాస్, దాదేమియా, తదితరులున్నారు.

## అవార్డు గ్రహీత ఆదినారాయణకు ఘన సన్మానం

చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త:

ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ , కవి ,రచయిత డాక్టర్ ఆది నారాయణను అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (సి) కి చెందిన డాక్టర్ ఆదినారాయణ కడు పేదరికంతో ఉన్నత చదువులు చదివి చదువుల తల్లిని మెప్పించారు. ఆదినారాయణ తెలుగు భాషా పరిశోధన, సృజనాత్మక సాహిత్య రంగంలో యేన లేని కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన భారతీయ భాషా పరిషత్ వారు 2025 భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం అందిచ్చి సత్కరించింది. సాహిత్య భాషా రంగంలో డాక్టర్ ఆదినారాయణ అవార్డు అందుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు, చిట్యాల మండల, గ్రామ కీర్తిని చాటారు. ఈ మేర కు ఆయన పొందిన అవార్డును గుర్తించి, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జ న్నె యుగేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రమేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఇండ్లతో పేదోడి కళ సాకారమైంది : ఎమ్మెల్యే డా. మురళినాయక్

**మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన**

**ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ**

**మహిళా గ్రూపులకు రూ.1కోటి 78లక్షలచెక్కు అందచేత**



నెల్లికుదురు,జూన్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం ఎల్లవేళల ప్రజాసంక్షేమం,అభివృద్ధి కోసమే పనిచేస్తుదని,దానిలో బాగంగానే నేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇందిరమ్మ గృహాలకు పనుల శంకుస్థాపనలతోపాటు లబ్దిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేస్తున్నామని స్ధానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తారసింగ్ బావితండాతోపాటు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులకు ముగ్గుపోసి శంకుస్ధాపన చేశారు.మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. మురళినాయక్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా ఆమలు కావాలని,నెల్లికుదురు మండలంలోని వివిధ 563 గ్రామాల లబ్దిదారులకు గాను మొదటి విడుతలో 262మంది అర్హులైన లబ్దిదారులనే గుర్తించి గృహాలను నిర్మించుకునేందుకు మంజూరి పత్రాలను అందచేస్తున్నామన్నారు.ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం నిబంధనల మేరకు 4వందలు లేదా 6వందల స్వేర్ పీట్ల మేరకు నిర్మాణం చేసుకోవచ్చునని,ఆదునిక టెక్నాలజీ ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో గృహాలకు బెసిమెంట్, సజ్జలు,స్లాప్‌లేవల్ ఇలా బిల్లులు రికార్డు చేసిన 2,3రోజుల్లోనే లబ్దిదారుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమచేస్తునందన్నారు.అనంతరం మహిళా సంఘాలకు రూ.1కోటి 78లక్షల 68వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో స్ధానిక ఎంపిడిఓ బాలరాజు, తహాశీల్దార్ నరేష్,ఎంపిపి పద్మ,తొర్రూరు ఎఎంసీ డైరెక్టర్లు యాకసాయిలు, మల్లేష్,నరేందర్,బాస్కర్,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,కాసం రంజిత్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,యూత్ కాంగ్రేస్ అద్యక్షులు మద్ది రాజేష్,పులి వెంకన్న,నలుగు హన్మంతు, గుండ్లపల్లి యాకయ్య, వెన్నం క్రాంతి,పులి శ్రీనివాస్‌లతోపాటు వివిద గ్రామాల కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అద్యక్ష,క ార్యదర్శులు,మహిళా సంఘాల మహిళలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల్లో అనందం

నెల్లికుదురు,జూన్ 7,ప్రభాతవార్త

పేదలకు అండగా కాంగ్రేస్ ప్రభుత్వం నిలుస్తుందని,ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పేద ప్రజల కండ్లలో ఆనందం చూస్తున్నామని మండలంలోని బోటిమీది తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జాటోతు వీరన్ననాయక్ అన్నారు.బోటిమీద తండాకు చెందిన పేదలు బానోతు అఖిల భర్త రాజు,జాటోతు సునిత భర్త వీరన్న,జాటోతు శారధ భర్త జగన్,వాంకుడోత్ ధన్ భర్త మంగ్యా,వాంకుడోత్ బుల్లి భర్త బోజ్య,ఇస్లావత్ బుజ్జి భర్త రాములు,జాటోతు స్వరూప భర్త లింగ్యాలకు 7గురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన సందర్బంగా మండల కేంద్రంలో స్ధానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ చేతుల మీదుగా ఇండ్ల మంజూరి పత్రాలను అందుకున్న లబ్దిదారుల్లో అంతులేని అనందం చూశాం అన్నారు.పేదొల్ల కళ నేడు ఇందిరమ్మ గృహాలతో నేరవేరినట్లైందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చుక్కుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 7

ఈదుల్ అజ్ హా లేదా బక్రీద్ పండుగను అల్లాహ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తనకుమారుడైన ఇస్మాయిల్ ను బలి ఇవ్వడాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు బక్రీద్ పండుగను జరుపు కొంటారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లింలు శనివారం ఊరు చివరన గల ఈద్గా వద్ద ఈదుల్ అజ్ హా ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మజీద్ ఏ అక్సా మోలిసాబ్ అబ్దుల్ రహమాన్, సదర్ ఎండి నబి, నాయిబ్ సదర్ ఎండి అమీర్, కమిటీ సభ్యులు తాజుద్దీన్ ఖాన్, యాకుబ్ పాషా, ఖలీల్, రహీం, సలీం, అబ్దుల్ హకీం, జలీల్,జుల్ఫేకర్ మరియు ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.

## గుడిసె లేని తెలంగాణ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 7



సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు మండలకేద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు శనివారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు గృహ నిర్మాణం కల అని అది నెరవేర్చింది ఇందిరమ్మ ప్రభుత్వం అని ఈ పథకం ద్వారా వేలాది మందికి సొంత ఇంటికలను సహకారం చేసిందని ప్రతి ఒక లబ్ధిదారులు అధికారులు చెప్పే కొలతలతో ముగ్గు పోసి నిర్మించుకోవాలని ఇప్పుడు అంతా టెక్నాలజీతోనే పనులు అవుతాయని అందుకు అనుకూలంగా డిజిటల్ ఫోటోలతో లబ్ధిదారులకు పూర్తి న్యాయం జరుగుతుందని ఇల్లు రానివారు అధైర్య పడవద్దు అని అతి త్వరలో మళ్లీ నియోజకవర్గానికి రెండవ విడత ఇండ్లు మంజూరు అవుతాయని రాబోవు కాలంలో గుడిసె లేని తెలంగాణ చేయడమే కాంగ్రెస్ లక్ష ్యమని తెలిపారు అంతకుముందు చిన్న ముప్పారంలో లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోసి గడ్డపారతో నైతీసి లబ్ధిదారునికి మంజూరు పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కట్టయ్య, ఎంపిటిసిలు కదిరి జగన్, కాలేరు శివాజీ, మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి సతీష్, మామిడి జనార్ధన్, రావుల మల్లేశం, శ్రీనివాసరెడ్డి, వీరన్న నాయక్, కొయ్యడి యాకాంతం, బైరు శ్రీనివాస్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగయ్య**

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. సీపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు పట్టణంలో గ్రీన్ రిసార్ట్స్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని అన్నారు. కేంద్రంలో మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుకురావడానికి బిజెపి నాయకత్వంలోని మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, అరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఎండి.బషీర్, వి.దుర్గయ్య, యార ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు మండల, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పుణ్యక్షేత్రాలకు విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టీసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కోరారు. 1. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని, మల్లూరు బొగత జలపాతం. 2. కొమురవెల్లి- వేములవాడ, గొండగట్టు, దర్మపురి, గుండెంగుట్ట, 3. నాగార్జునసాగర్, స్వర్ణగిరి, యాదగిరిగుట్ట, 4. పంచారామాలు అమరావతి, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, విజయవాడ. 5. విజయవాడ, ద్వారాకాతిరుమల, భద్రాచలంకి 40మంది ప్రయాణికులు ఉంటే మీరు కొరుకున్న ప్రదేశాలకు బస్సులను నడుపడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9959226052, 9866373825, 9989038476 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## నర్సంపేటలో భక్తి శ్రద్దలతో బక్రీద్‌వేడుకలు

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. ఈద్గాల యంద్రు ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని మజీద్ ముఫ్టి మహబూబ్ చదివించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖ నాయకులు తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిలత్లా అధ్యక్షులు షేక్ జావిద్ ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతూ బక్రీద్ నెలలో హచ్ యాత్ర జరుగుతుందని ఈ యాత్రకు ప్రపంచ నలుమూలల నుంచి ముస్లింలు హాజ్‌యాత్రకు వెళతారని ప్రతి సంవత్సరము బక్రీద్ నెలలో మాత్రమే హజ్ జరుగుతుందని త్యాగాలకు ప్రతిరూపకం బక్రీద్ ప్రతి ముస్లిం తనలో ఉన్న చెడు అలవాట్లను విడనాడాలని, సమాజానికి తనవంతు సహాయం చేయాలని కులమతాలకతీతంగా సోదరభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ కమిటీ అధ్యక్షులు నబీ కార్యదర్శి హబీబ్ అయూబ్, ఎస్‌కే. షరీఫ్, ఎస్‌కే జాఫర్, ఎండి రజాక్, ఎండి మురుషోర్, ఎండి ఖలీల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి విద్య వైద్యానికి శిక్షణ తరగతులు ఈ నెల 9, 10వ తేదిలలో హైదరాబాద్ మియాపురంలో జరుగు తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. శనివారం నర్సంపేటలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థులను నిర్మిస్తున్నదని రాష్ట్ర వ్యాప్త విద్యార్థి పోరాటాలలో భాగంగానే అన్ని జిల్లాలో బలమైన నిర్మాణం చేస్తున్నదన్నారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

## వెదురుగట్టలో ప్రచార రథంతో బడిబాట

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ప్రచార రథంతో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం సమకూర్చిన ప్రచార రథంతో ఎదురుగట్టలో పురవీధుల గుండా ప్రచారాన్ని నిర్వహించారు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్చవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పాలని సూచించారు గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దామెరఅశోక్ రెడ్డి రవికుమార్ ను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయని ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత ఏకరూప దుస్తులు పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యూనియన్ మండల శాఖ అధ్యక్షులు ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి వి అనిత సిహెచ్ మహేష్ కుమార్ జెస్సి ఎస్జిటి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

జిల్లా విద్యాధికారి మొండయ్య



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్యఅన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఎస్ జి టి సంఘం ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ప్రారంభించి గ్రామంలో పురవీధుల గుండా ప్రచారం నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలని కోరారు విశాలమైన తరగతి గదులు క్రీడాస్థలం ఉండడంతోపాటు విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు పుస్తకాలు అందించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారని సూచించారు ఈ కార్యక్రమంలో కాట్నంపల్లి మాజీ ఎంపీటీసీ కట్టెకోల తారా లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చొప్పరి శ్రీనివాస్ పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన మరిపెల్లి మహోన్నత్ తెలంగాణ మోడల్ స్కూల్ విభాగంలో పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి ర్యాంకు తెలంగాణ రాష్ట్రంలో పదవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలో మరిపెల్లి మహోన్నత్ ను ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రున్ని ఆసుపత్రిలో చేర్పించిన పోలీసులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక యువకునికి గాయాలు కాగా చొప్పదండి పోలీసులు తక్షణమే స్పందించి తమ పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు శనివారం సాయంత్రం ఏడు గంటలకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్ వద్ద బొలెరో వాహనం ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆర్నకొండ గ్రామానికి చెందిన ఆవు నూరిసంపత్ కు గాయాలయ్యాయి పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై నరేష్ రెడ్డి తక్షణమే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని తన పోలీస్ వాహనంలోనే నగునూరులోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భంగా చొప్పదండి పోలీసులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## జువ్వాడి నర్సింగరావు రజనీ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని నిరాశ్రయులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, చిటిమెల్లి రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో అన్న వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, డైరెక్టర్ నేతి శ్రీనివాస్ లతో పాటూ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్..

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండల కేంద్రంలోని ముస్లింల త్యాగాల ప్రతికైనా బక్రీద్ పండుగ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులందరికీ టిఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చిదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, మండలం యూత్ అధ్యక్షులు మొర్రి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






## టెస్కో జీఎంకు నేతన్నల ఘన సన్మానం

గంగాధర,ప్రభాత వార్త..



చేనేత జౌళిశాఖ టెస్కో జీయం అశోక్ రావుకు గంగాధర మండలం గర్షకుర్తి చేనేత పవర్ లూమ్స్ వస్త్రోత్పత్తి వ్యాపారులు పుష్పగుచ్ఛం అందించి శాలువా తో ఘనంగా సన్మానించారు. చేనేత జౌళి శాఖలో సుదీర్ఘ కాలం పని చేసి రిటైరైన అశోక్ రావుకు నేతన్నలు ప్రత్యేకంగా తయారు చేయించిన రాట్నాన్ని అందించి సత్కరించారు. వస్త్రోత్పత్తి వ్యాపారులకు, కార్మికులకు అందించిన సేవలు మరువలేనివని వస్త్రోత్పత్తి వ్యాపార సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నదాస్ శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వస్త్రోత్పత్తి వ్యాపార సంఘం ఉపాధ్యక్షుడు చిందం సత్యనారాయణ, నాయకులు చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసం కృషి చేస్తా

ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈ మేరకు శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు యువత సన్మార్గంలో ప్రయాణించాలని చెడు మార్గంలో ఎంచుకొని చట్టానికి దొరుకుతే చర్యలు తప్పవని అన్నారు మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచించారు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని అన్నారు నేటి యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని మత్తు పదార్థాలను సేవించిన క్రయవిక్రయాలు జరిపిన చట్టరీత్యా నేరమని అన్నారు సివిల్ తగాదాలు ఉంటే కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు మండలంలోని అన్ని గ్రామాలలో గస్తీనిర్వహించి శాంతిభద్రతలను పటిష్టం చేస్తామని అన్నారు చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు ..

మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని పెంపొందించుకోవాలి

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అంత కలిసి సోదరభావంతో ఉండేవాళ్లం అని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు వాటి మనుగడ సాగించడం కోసం, రాజకీయ అభివృద్ధి కోసం హిందూ, ముస్లింల మధ్యన గొడవలు పెడుతూ అధికారంలోకి వస్తున్నారని, అందులం ఎక్కువతున్నారని అన్నారు. భారత రాజ్యాంగంలో అన్ని కులాలు, మతాలు సమానం అని, బిన్నత్వంలో ఏకత్వం మన దేశం అని అన్నారు. మన రాజ్యాంగాన్ని లెక్క చెయ్యని మత తత్వ పార్టీలు కులాల, మతాల మధ్యన చిచ్చు పెడుతూ మతం పేరుతో మారణ హోమం చేస్తున్నారని అన్నారు. మతం కన్నా మానవత్వం మిన్న అని, బక్రీద్ పండుగ అంటే త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న డిఓపి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను నాంది, ఉగ్రం సినిమాల డిఓపి (డైరెక్షన్ ఆఫ్ ఫొటోగ్రఫీ) ఎస్జే ప్రియాంక వర్మ భూపతి రాజు దంపతులు శనివారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు మామిడిపల్లి శరత్ కుమార్ నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనంతోపాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారి దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారి కరుణా కటాక్షలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ తో మీ ముందుకు వస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామం తన సొంత ప్రాంతమని పేర్కొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని, దాదాపు 55వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గోవులను అక్రమ రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త:




వేములవాడ గోవధశాలకు గోవులను శుక్రవారం రాత్రి అక్రమంగా తరలించిన వ్యక్తులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వేములవాడ పట్టణ సిఐకి హిందూ సంఘాల నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన వేములవాడలో గోవధశాలలను మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగుల సంతోష్ బాబు, గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, రేగుల రాజ్‌కుమార్, మెరుగు లక్ష్మణ్, మైలారం శ్రీనివాస్, నందగిరి రాహుల్, కోరేపు వెంకటేష్, చిలువేరి పరశురాం, బండి నరేష్, కిరణ్, హిందూ సంఘాల నాయకులున్నారు.

## రుద్రంగి మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు,రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎస్సై మోతి రామ్, నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రూ.5లక్షల విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం శంకర మఠం వెనుక చేపట్టిన నిర్మాణానికి స్వాతంత్ర సమరయోధులు కీ॥శే మధు గుండయ్య జ్ఞాపకార్థం భార్య మధు లక్ష్మి, కుమారులు డాక్టర్ మధు రాధాకిషన్, మధు శ్రీనివాస్ 5లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన మధు గుండయ్య కుటుంబ సభ్యులకు బ్రహ్మణ నిత్యాన్నదాన సత్రం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోతారంలో మన ఊరు.. మన బడి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లలను తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు డి.లక్ష్మిరాజం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సత్తయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, జె.శ్రీనివాస్, చంద్రమౌళి, ఆర్.శ్రీనివాస్, నాగేందర్, కె.శ్రీనివాస్, వీణ, రాధా, అంగన్‌వాడీ టీచర్ శోభ, పూర్వ విద్యార్థులు, తదితరులున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

కొనరావుపేట ప్రభాతవార్త:



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట నిజామాబాద్ నిమ్మ పెల్లి కొనరావుపేట కొలనూరుగ్రామాలలోని ఈద్గా వద్ద మత ముస్లిం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు ముస్లిం సోదరులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ముస్లిం నాయకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## బండపల్లిలో బక్రీద్ పండుగ వేడుకలు

చందుర్తి జూన్ 7 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బక్రీద్ పండుగ వేడుకలు శని వారం ఘనంగా జరిగాయి, బండపల్లి బావు సాయిపేట గ్రామాల మధ్య ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ముస్లిం సోదరులు మహమ్మద్ అజీమ్, మోలానా, రావుఫ్, హుస్సేన్, అన్వర్, ఫిరోజ్ పాషా తదితరులు బక్రీద్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# వేములవాడ వార్త

## చందుర్తి మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

చందుర్తి జూన్ 7 ప్రభాత వార్త:



చందుర్తి మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, అలాగే జోగాపూర్, మూడపల్లి, కిష్టంపేట, సనుగుల , తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు నాయకులు వట్టిమల రవి ముస్లిం పెద్దలు హైదర్, సలీం, హైమద్ తదితరులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

●ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కొనరావుపేట ప్రభాతవార్త:



రాజీమార్గమే రాజ మార్గము అని కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గతంలో ఉన్న కేసుల రాజీ కోసం జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకునిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీద్వారా పరిష్కరించుకోవచ్చని లోక్ అదాలత్ ను సద్విని యోగంచేసుకోవాలనిసమస్యలను శాంతియుతంగా పరిష్కరిం చుకునేలా పోలీసులు మీకు సహకరిస్తారని మీరు మీపై ఉన్న కేసులను ఎత్తివేయడానికిజాతీయ లోక్ అదాలత్ అనేది న్యాయ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగాతీసుకొచ్చిన గొప్ప అవకాశమని సమాజంలో శాంతి పరిరక్షణకే ఇది మార్గదర్శిగా నిలుస్తుందని ఎస్సై అన్నారు.

## ఎస్సై అంజయ్యకు సన్మానం

చందుర్తి జూన్ 7 ప్రభాతవార్త:

చందుర్తి ఎస్ఐగా పనిచేసి వేములవాడ రూరల్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై బి, అంజయ్య ను శనివారం చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇం దూరి మధు లు శాలువాతో సన్మానించారు, చందుర్తి మండలం లో ఆరు మాసాలు ఎస్సైగా పనిచేసి శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్ తేజ చారి ఉన్నారు.



# ఆరోగ్యం పట్ల పారిశుద్ధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆరోగ్యంపట్ల పారిశుద్ధ్యకార్మికులు అప్రమత్తం

గా ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో మెడికవర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, ఆఫీస్ సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోజు అనునిత్యం పెద్దపల్లి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అనునిత్యం కష్ట పడుతున్న ఫ్రెంట్ క్లెన్ వారియర్స్‌కు ఎంత చేసిన తక్కువేనని, వారి ఆరోగ్య భద్రత కోసమే ఈ వైద్య పరీక్షలు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## గోవులను వధించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున అక్రమంగా గోవులను వదిస్తున్నారన్న సమాచారంతో బిజెపి నాయకులు పోలీసులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని గోవదను అడ్డుకున్నారు.జూలపల్లి వెటర్నరీ వైద్యుడు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందించాడని ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందించిన వెటర్నరీ వైద్యుడిపై,గోవులను వధించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జూలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల బిజెపి అధ్యక్షులు కొప్పుల మహేష్, బొజ్జ సంపత్,గోరక్ష జిల్లా అధ్యక్షులు సూర్య, పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్,పృద్వి,తమ్మడవేణి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:**



మ్తండల కేంద్రంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి ఈద్గ వద్ద కు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలయబలై చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ వేడుకల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు రవి, రామచంద్రం మజీద్ కమిటీ అధ్యక్షులు గోరేవియా, ఉపాధ్యక్షులు రహీం,మునిర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## 194 కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

అంతర్గాం మండలానికి చెందిన 194 కుటుంబాలకు మంజూరైన రేషన్ కార్డులను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే,అంతర్గాం తహశీల్దార్ శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మద్దతుగా నిలిచి వారికి తక్కువ ధరలకు ఆహారధాన్యాలు,నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా తెల్లరేషన్ కార్డుల పంపిణీ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఘనంగా ఏఆర్ సిఐ కన్నం మధు జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియం స్పోర్ట్స్ ఆఫ్ తెలంగాణ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ సిఐ కన్నం మధు జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం ఫిట్ ఇండియా నాయకులు ముల్మారి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఏఆర్ సిఐ కన్నం మధు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదువులను చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఫౌండర్ ఆరెల్లి మల్లేష్, ముల్మారి ప్రవీణ్, ముల్మారి రఘు, బాలసాని నాగరాజు గౌడ్, ఎండి.అన్వర్, ఎండి.సయ్యద్, ఎండి.గౌస్ పాష, బొంకురి అఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారునికి పరామర్శ

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



జనగామ గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు సంబొదుల కొంరయ్యను శనివారం ఆయన నివాసంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పరామర్శించారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సంబోదు కొంరయ్యను రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, పట్టణ ప్రజలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, మానవతా వాదులు, కళాకారులు ఆదుకోవాలని ఆయన కోరారు. పరామర్శించిన వారిలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులున్నారు.

## ఎఐటియుసి వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓకు గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు శనివారం వినతి అందజేశారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మందుల కొరతను నివారించాలని, కార్మికులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు సరిపడా మెడిసిన్స్ ఇవ్వాలని, ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఐటియుసి నాయకులు ఉన్నారు.

## ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



బక్రీద్ పర్వది వేడుకలు గోదావరిఖనిలో శనివారం ఘనంగా జరిగాయి. శారదానగర్, ఫోర్‌ఇంక్లయిన్ ఈద్గాలు, రామగుండంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు పండగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాకి విధేయతకు ప్రతీకని, ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుందని, ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుందని అన్నారు.

## టియుసిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నేడు జరుగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని టియుసిఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో టియుసిఐ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. భవిష్యత్తు పోరాటాలను రూపకల్పన చేసేందుకై ఈ మహాసభలో చర్చించి కార్యాచరణ సిద్ధం చేయబోతున్నామనితెలిపారు. అనేక పోరాటాలకు, ఉద్యమాలకు కేంద్రంగా ఉన్న గోదావరిఖనిలో జరగనున్న ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్ల పోశం, కొయ్యడ వెంకటేష్, ఆర్.లక్ష్మీనారాయణ, తిరుమల, రాజేశ్వరీ, రేవతి, భాను అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ సరస్వతి

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున మండల విద్యాధికారిణి కే. సరస్వతి బడిబాట ఎన్రోల్మెంట్ డ్రైవ్ రెండోవ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని,అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని మండల విద్యాధికారిణి తెలిపారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

- త్యాగానికి ప్రతీక బక్రీద్
- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లీంలు

ఎండపల్లి,ప్రభాతవార్త:
ముస్లీం సోదరులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ (ఈద్‌ఉల్ అధా) ఒకటి. పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ దైవ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగం ను స్మరించుకుంటూ నిర్వహించుకునే బక్రీద్ పండుగను ముస్లీంలు శనివారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఉదయాన్నే స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి గుల్లకోట, అంబారిపేట, పాతగూడూర్ గ్రామాలతో పాటు ఉమ్మడి వెల్గటూర్ మండలానికి చెందిన గ్రామాల ముస్లిం సోదరులు ప్రార్థన స్థలాలైన ఈద్గాల వద్దకు పెద్దఎత్తున చేరుకుని ఈద్ నమాజ్ లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ లు పవిత్ర ఖురాన్ గ్రంథం ను అనుసరించి త్యాగనిరతితో పాటు మనోవాంఛ,స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవత్వం వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ విశిష్టతని,ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో జీవనం



కొనసాగించాలని బోధనలు పాఠనం చేశారు.అనంతరం పలుచోట్ల ఖుర్బానీ పేరిట పొట్టేలు,మేక పోతు లను బలి ఇచ్చి మాంసంను పేదలను పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉమ్మడి మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, మహ్మద్ సలీం, ఇమామ్, సదర్ సాహెబ్, ముస్లీం మత పెద్దలు ఫకీరోద్దిన్,రఫీ,తాజ్, అనీఫ్,అలీ సాబ్,నసిరుద్దీన్, అబ్దుల్లా, హఫీజ్,రహీం, సయ్యద్ హైదర్,సాదుల్లా, ముస్తఫా,అప్సర్,నాసర్, నసీర్,ఆసిఫ్,రషీద్,జానీ, ముబారక్,పాషా,హుస్సేన్, దస్తగిరి,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

◆రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.ముస్లిం సోదరుల పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ఈద్గాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని వలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లల్లో యువకులకు,మహిళ సోదరీమణులకు, వృద్ధులను కలిసి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంబరాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సోహెల్,తలహా,షేక్ మమ్మద్, యామ రాజయ్య,పూదరి నర్సాగౌడ్,రాజేశ్వర్ గౌడ్,సంతోష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



◉కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో

మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డు వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు శనివారం శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి. వారితోపాటు గంగోని బాలయ్య, ఖమ్మం నాగరాజు, మేడిపల్లి రాజన్న, పులి జనార్దన్, మధు నాయక్, శంకరయ్య, పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ బక్రీద్ పండుగ గొప్పతనాన్ని చాటిరు.అలాగేజువ్వాడి కృష్ణారావు 7వ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా 7వ వార్డ్ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు ను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానం చేసి,ఒకరినొకరు అలై బలై తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా చేసుకునేదే బక్రీద్ పండగ అని, హిందూ, క్రిస్టియన్స్,ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాలతో గడిపి అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు.

## బాలున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో శనివారం లోడే రాజు నాగమణిల దంపతుల కుమారుడు లోడే కౌశిక్-లోకేష్‌ల ధోతి కట్టించుట కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, 2వ వార్డు ఇంచార్జి మాజీ ఎంపిటిసి ముత్తినేని వెంకన్న, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మదాసి రవికుమార్, ఐఎన్‌టియుసి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచ రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, 3వ వార్డు అధ్యక్షులు కోరె సాంబయ్య, పూజారి సారంగంగౌడ్, వేల్పుల కృష్ణ, అల్లంశెట్టి సోమయ్య, గాదగోని వీరసోమయ్య, లోడే పెద్ద రాజు, వింతల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త
మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. లబ్దిదారులకు మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేపట్టారు. అలాగే గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సైతం ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల ఇంటికల నెరవేరుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. అలాగే తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. గుడుల నిర్మాణానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు.

# ధర్మపురి వార్త

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



చిన్నారులు చదువుతో పాటు క్రీడారంగాల్లోనూ రాణించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్ పిలుపునిచ్చారు. బీబీకే ఆధ్వర్యంలో యువతకు సీజన్ 2, మహిళలకు ఆట పాటల పోటీలు నిర్వహించడంతోపాటు, చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంపు లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బి బి కే ఫౌండర్ కుమార్ మాట్లాడుతూ సమ్మర్ సెలవుల్లో చిన్నారులు ఎక్కువగా ఫోన్ కు ఆడిక్ట్ అవుతున్నారని.. వాటినినుంచి దూరం చేసేందుకు ఈ ఆటల పోటీలు ఎంతో దోహదపడ్డాయన్నారు. ఆటల పోటీలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని చెప్పారు. చిన్నారులలో నేర్చుకునే గుణం ఎక్కువగా ఉంటుందని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి మరింత మెరుగు పెట్టడమే ఉపాధ్యాయుల తో పాటు తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన వేములకుర్తి విద్యార్థి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ స్కీమ్ కి వేములకుర్తి గ్రామానికి చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. 2024-2025 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గత నవంబర్ నెలలో నిర్వహించిన ఎన్ ఎం ఎస్ పరీక్షల్లో ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ లో చదువుతున్న వేములకుర్తి గ్రామానికి చెందిన విద్యార్థి రాచకొండ హర్షవర్ధన్ ఎన్నికయ్యాడని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్ తెలిపాడు. ఎన్నికైన విద్యార్థికి తొమ్మిదవ తరగతి నుంచి 12వ తరగతి వరకు సంవత్సరానికి 12000 చొప్పున స్కాలర్‌షిప్‌ను అందుకోనున్నాడని, మండలం నుంచి కేవలం ఒకే విద్యార్థి ఎన్నిక అయినట్లు ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం నరేష్, స్వర్ణలత,మహేష్, ఉజ్వల, శ్రీనివాస్ రాజేందర్ లు ఈ సందర్భంగా హర్షవర్ధన్ ను అభినందించారు.

## నవత ఆటో యూనియన్ అధ్యక్షుడిగా వీరారెడ్డి

చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త
మండలంలోని అమీనాబాద్ నవత ఆటో యూనియన్ నూతన కమిటిని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షునిగా మల్లాడి వీరారెడ్డి ఎన్నికయ్యారు అలాగే ఉపాధ్యక్షులుగా బండారి ఉప్పలయ్య, కోశాధికారిగా సొరవు రాజు, సహాయ కార్యదర్శిగా బానోతు వున్నలు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నవత ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్, శ్రీరంగం శ్రీను, బిక్షపతి, ముల్కూరు రాజు, బండారి రాజు, అమ్మ రాజు, మునుకుంట్ల రమేష్, గుగులోతు రవి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా(బక్రీద్) పండుగ

జమ్మికుంట టౌన్/రూరల్, ప్రభాత వార్త:




ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా అని.... దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. జమ్మికుంట పట్టణం, మండలంలోని అన్ని గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో శనివారం ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లింలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేశారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి ప్రసంగిస్తూ...... ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని, కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని, ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని, ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనీరతిని, ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి ఉంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి, ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని, కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధమైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడని, అదే ఖుర్బాని, ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలని పేర్కొన్నారు. కాబట్టి మనం పండుగ పరమార్థాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని సందడిగా కనిపించారు. తమ ఇంట్లో తయారు చేసిన షిర్ కుర్మను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటి ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటి కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

కమలాపూర్, ప్రభాత వార్త:





కమలాపూర్ మండలంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల కలల గమ్యస్థానాలుగా ఉండాల్సింది. అయితే వీటి నిర్వహణ లేకపోవడం వలన మద్యం, పేకాట రాయుళ్ల కేంద్రాలుగా మారిన దుస్థితి నెలకొనడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ◗ ప్రభుత్వ నిర్లక్ష్యయానికి నిదర్శనంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రభుత్వ నిర్లక్ష్యయానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. 2018 సంవత్సరంలో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేసిన ఈ గృహ సముదాయం నాలుగేళ్ల నిర్మాణం తర్వాత 2023లో పూర్తయినప్పటికి, ఇంకా మౌళిక వసతులు కల్పించకపోవడం వల్ల ఖాళీగానే ఉన్నాయి. ఈ ఖాళీ ఇళ్లలో మందుబాబులు, పేకాట ఆటలకు రహస్య కేంద్రాలుగా మారి అర్ధరాత్రి వరకు వివిధ కార్యకలాపాలకు అడ్డాలుగా తయారయ్యాయి.

### ◗ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన గృహ సముదాయాలు

స్థానికుల ఆరోపణల ప్రకారం ఈ గృహ సముదాయాలలో ఖాళీగా ఉన్న ఇళ్లను అసాంఘిక కార్యకలాపాల కోసం ఆక్రమించుకుని, మద్యం సేవిస్తూ, పేకాట ఆడుతూ అర్ధరాత్రి వరకు హడావిడి చేస్తున్నారు. దీంతో స్థానికులు, చిన్నారులు, మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. కాలనీవాసులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది.

### ◗ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వృథా కావడం సరికాదు

ప్రజాధనంతో నిర్మించిన ఈ గృహ సముదాయాలు ఇలా నిరుపయోగంగా మిగిలిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతీక అని స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే ఈ గృహాలకు మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టిన ప్రభుత్వ ప్రాజెక్టులు నిర్లక్ష్యం వల్ల ఇలా వృథా కావడం సరికాదని, పేదల కలలను సాకారం చేయాల్సిన గృహ పథకాలు అసాంఘిక శక్తుల ఆవాసాలు కావడం విచారకరం.

ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆలస్యం చేస్తే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని, అదే సమయంలో ప్రభుత్వ ప్రతిష్ట కూడా దెబ్బతింటుందని, ప్రజాధనంతో నిర్మించిన ఈ గృహ సముదాయాలు పేదలకు అందించకుండా ఇలా నిరుపయోగంగా మిగిలిపోవడం సరికాదని కోరారు. ప్రజా ధనాన్ని సద్వినియోగం చేస్తూ పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## మా గ్రామంలో నుండి ఇసుక ట్రాక్టర్లు నడపవద్దు..

### పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఫిర్యాదు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామస్తులు మా గ్రామంలో నుండి ఇసుక ట్రాక్టర్లను నడపవద్దు అని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చింతలపల్లి (కస్బెకట్కూర్) వాగు నుంచి ఇసుక తీసుకపోవడానికి ఇచ్చినటువంటి వే బిల్ కారణంగా 100 నుండి 200 ట్రాక్టర్లు గ్రామంలోని ఇరుకైన రోడ్డు మార్గం ద్వారా వెళ్తే తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. ఇరుకైన రోడ్లు కావడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవనం సాగించాల్సి వస్తుందని అన్నారు. చిన్నపిల్లలు, పశువులకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేబిల్ ట్రాక్టర్లకు పర్మిషన్ ను చింతలపల్లి గ్రామంలో నుంచి కాకుండా గండి లచ్చపేట్ నక్క వాగు బ్రిడ్జి క్రింది నుంచి వాగులోకి ఉన్నటువంటి రోడ్డు మార్గం ద్వారా ట్రాక్టర్లను పంపించాలని అధికారులకు విన్నవించారు..



## జిల్లా ప్రశాంత వాతావరణంలో బక్రీద్

### ▣ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు కోరుట్ల ,మెట్ పల్లి లో గల పలు ఈద్గా ల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి స్వయంగా పరిశీలించారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐ లు వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్, మరియు ఎస్.ఐలు ఉన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



బక్రీద్ పండగ భక్తి విశ్వాసాలతో పాటు త్యాగానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ ధర్మపురి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ధర్మపురి పట్టణంలోని ఇదిగా వద్ద ముస్లిం మైనారిటీలు శనివారం ప్రార్థనలు నిర్వహించగా లక్ష్మణ్ కుమార్ పాల్గొని వారికి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పండగ వేడుకల్ని ఐకమత్యంతో జరుపుకోవాలని సూచించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వ పక్షాన తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు రావాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలను శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఖురాన్ లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లిం పాటించాలన్నారు. శాంతియుతంగా జీవించాలని, పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ జరుపుకోవాలని అన్నారు. ప్రార్థనల అనంతరం చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అనంతరం పూర్వికుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువు ముఫ్తీ షాకీర్, ఎండి. ముజాహిద్ హుస్సేన్, ఎండి. గఫార్, ఎండి. ఇమ్రాన్, హబీబ్, జానీ బాయ్, మక్సుద్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

